# కలం నిఘా
తెలుగు దినపత్రిక

WWW.KALAMNIGHA.COM

హైదరాబాద్ ఆదివారం 4 మే 2025

సంపుటి: 15, సంచిక: 27, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


ఐఎస్ఐ తీవ్రవాదాలకు...

## అడ్డాగా మారిన నల్గొండ



రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు

మదర్సాలను కూడా పాఠశాలల తరహాలో తనిఖీ చేయాలి

రాష్ట్రంలో ఆలయాలపై ఘటనల వెనుక కుట్ర కోణం

బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఆరోపణలు

2



తెలంగాణలో

## మూడ్రోజులు వర్షాలు

2

ఉగ్రవాదాన్ని... ప్రోత్సహిస్తున్న వారిని

# వదిలి పెట్టేదేలే

## అరేబియా సముద్రంలో పెద్ద ఎత్తున భారత్ సైనిక విన్యాసాలు




- మానవాళి మనుగడకు ఉగ్రవాదం ప్రమాదకరం
- దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం
- మరోసారి ఘాటు హెచ్చరిక చేసిన ప్రధాని మోడీ
- అంగోలా అధ్యక్షుడితో సంయుక్త మీడియా సమావేశం

**న్యూఢిల్లీ మే 3 (నిఘా న్యూస్):** మానవాళి మనుగడకు టెర్రరిజం అతి ప్రమాదకర మైనదని ప్రధాని మోడీ పునరుద్ఘాటించారు. ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు అని ప్రధాని మోడీ అన్నారు. దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉ న్నామన్నారు. భారత పర్యటనలో ఉన్న అంగోలా అధ్యక్షుడు జువా లోరెన్సోతో ప్రధాని మోడీ భేటీ అయ్యారు. అనంతరం వీరిద్దరూ కలిసి సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనను మోదీ ప్రస్తావించారు. రెండు దేశాలు ఉగ్రవాదం తగదని నమ్ముతున్నాయి. టెర్రరిజాన్ని సపోర్టు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్న ధృఢనిశ్చయంతో ఉన్నాము. సరిహద్దుల దగ్గర టెర్రరిజాన్ని అరికట్టడంతో మాకు సహకరిస్తున్నందుకు అంగోలాకు కృతజ్ఞతలు అని ప్రదాని తెలిపారు. ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు. పహల్గాం దాడి నేపథ్యంలో సీమాంతర ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటానికి అంగోలా మద్దతు పలికింది. అందుకు ఆ దేశానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఉగ్రవాదులు, వారికి మద్దతు ఇచ్చేవారిపై కఠినమైన, నిర్ణయాత్మక చర్యలు తీసుకోవడానికి మేం కట్టుబడి ఉన్నాం అని మోదీ పునరుద్ఘాటించారు. ఇటీవల బిహార్‌లో జరిగిన కార్యక్రమంలోనూ మోదీ పహల్గాం దాడి గురించి ప్రస్తావిస్తూ గట్టి హెచ్చరికలు చేసిన సంగతి తెలిసిందే. పహల్గాం ఉగ్రదాడి వెనక ఉన్నవారు.కుట్రలో భాగమైన వారికి ఊహకందని రీతిలో శిక్ష విధిస్తాం. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి ..మిగతా 2లో



కులగణపై కేంద్రం నిర్ణయం

## తెలంగాణ ప్రభుత్వ విజయం

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**ముదిగొండ మే 3(నిఘా న్యూస్):** కేంద్ర ప్రభుత్వం కులగణనపై తీసుకున్న తాజా నిర్ణయం తెలంగాణ ప్రభుత్వ విజయానికి నిదర్శనమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.ఖమ్మం జిల్లా ముదిగొండ మండలంలోని మల్లన్నపాలెం గ్రామంలో రామలింగేశ్వర స్వామి దేవస్థానం పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటిగా కులగణన చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు.ప్రజల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం అన్ని నిర్ణయాల్లో కులగణనను పరిగణనలోకి తీసుకుంటుందన్నారు.కులగణన సర్వే ఫలితాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు.బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలన్న డిమాండ్ చేసిన సంగతి ఆయన గుర్తు చేశారు.కానీ అప్పట్లో కేంద్రం ..మిగతా 2లో

42 సార్లు ఢిల్లీ వెళ్లినా...

## నాలుగు పైసల లాభం రాలేదు



### ఉపాధి కూలీల పనిదినాలు తగ్గినా పట్టింపేది
### సీఎం రేవంత్‌పై హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్ మే 3(నిఘా న్యూస్):** ఉపాధి హామీ పనిదినాలు 2024-25 సంవత్సరానికి 12.22 కోట్ల నుంచి 6.5 కోట్లకు తగ్గాయని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి 42 సార్లు దిల్లీ వెళ్లినా ఉపాధి పనిదినాలు సగం తగ్గాయని విమర్శించారు. విషయం తెలిసినా కాంగ్రెస్, భాజపా ఎంపీలు మౌనంగా ఉన్నారని మండిపడ్డారు. ఉపాధి హామీ కూలీల వేతనాలు 4 నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. వెంటనే కూలీల పనిదినాలు పెంచాలని, బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 42 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టినా. తెలంగాణకు సాధించింది ఏం లేదని హరీష్‌రావు విమర్శించారు. ఈ మేరకు శనివారం ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణకు జరిగే నష్టంపై ..మిగతా 2లో

మద్దతు ధర లేక...

## రోడ్డెక్కుతున్న అన్నదాతలు

రైతుల ఆందోళనలను పట్టించుకోని చంద్రబాబు ఎక్స్ వేదికగా వైఎస్ జగన్ విమర్శలు



2



రహదారుల అభివృద్ధితోనే

## పెట్టుబడులు సాధ్యం

### తెలంగాణలో రహదారుల విస్తరణకు కృషి
### రేపు హైదరాబాద్‌కు కేంద్రమంత్రి గడ్కరీ రాక
### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్ మే 3 (నిఘా న్యూస్):** రహదారులు అభివృద్ధి చెందినప్పుడే పెట్టుబడులు వస్తాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. భారత్ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం పదేళ్లుగా జాతీయ రహదారులను అభివృద్ధి చేస్తోందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 5న కేంద్రమంత్రి నితిన్ గడ్కారీ తెలంగాణకు రానున్నారు. 5,416 కోట్ల రూపాయలతో 26 ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమాలు జరగనున్నాయి. నితిన్ గడ్కారీ అదిలాబాద్, హైదరాబాద్‌లో నిర్వహించనున్న కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా తెలంగాణలో మౌలిక వసతుల అభివృద్ధి మరింత వేగవంత మవుతుందని అన్నారు. రహదారుల అనుసంధానం అన్నింటికంటే ముఖ్యమైనదని చెప్పారు. వాజ్ పేయీ హయాంలో స్వర్ణ చతుర్భుజి పథకాన్ని తెచ్చారని, రోడ్ల నిర్మాణంపై లక్షల కోట్లు ఖర్చు ఎందుకని ..మిగతా 2లో



అమరావతి నిర్మాణాన్ని...

## ఐదేళ్లు ఆలస్యం చేసిన మోడీ

### ఐదేళ్లు ఎందుకు ఆలస్యం చేశారో మోడీ చెప్పాలి
### రాజధానికి సాయం చేయకుండా అప్పులు ఇప్పించడం దారుణం
### అప్పుల భారంతో మరోసారి ఏపీకి కష్టకాలం రానున్నది
### కోడి కత్తి, వైయస్ వివేకా హత్య కేసులు ఏమైనాయి
### సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

2

రేపు ఆర్టీసీ కార్మికుల

## భారీ ర్యాలీ

మే ఏడవ తేదీ నుండి సమ్మె




2

పిడికెడు మట్టి, చెంబెడు నీళ్లు...

## నిండు సభలో ప్రధాని అబద్ధాల ప్రచారం

అట్టహాసంగా రాజధాని పైలాన్ ప్రారంభించి ఆర్థిక సహాయం ఊసెత్తని ప్రధాని

అప్పులు తెచ్చి రాజధాని నిర్మిస్తే వడ్డీతో సహా ప్రజలపై భారం పడుతుంది

సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్




2



వడ్లను కొనలేమని

## తేల్చి చెప్పిన మిల్లర్లు

రైతులకు తప్పని దొడ్డు రకం వడ్ల గోస

రైస్ మిల్లుకు వద్ద ట్రాక్టర్లతో క్యూ కట్టిన రైతులు

2



లైరాదేవి ఆలయంలో

## తొక్కిసలాట

ఆరుగురు భక్తుల దుర్మరణం

2

# మద్దతు ధర లేక రోడ్డెక్కుతున్న అన్నదాతలు

**అమరావతి మే 3(నిఘా న్యూస్):** రాష్ట్రంలో కనీస మద్దతు ధరలు లభించక రైతులు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నా వారి గోడును సీఎం చంద్రబాబు పట్టించుకోవడం లేదని వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. కనీస మద్దతు ధరలు లభించక, పెట్టిన పెట్టుబడులు రాక రైతులు అప్పుల ఊబిలోకి కూరుకు పోతున్నారు. మీరు, మీ మంత్రులు, అధికార యంత్రాంగం కనీసం వారివైపు కన్నెత్తి కూడా చూడక పోవడం ధర్మమేనా అని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. ఇక, మిరప, పత్తి, జొన్న, కందులు, మినుములు, పెసలు, మొక్కజొన్న, సజ్జలు, రాగులు, వేరు శేనగ, టమోటా, అరటి, చీని, పొగాకు ఇలా ఏ పంట చూసినా కనీస మద్దతు ధరలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చొరవ చూపి, మార్కెట్లో జోక్యం చేసుకోవాలన్న కనీస బాధ్యతను విస్మరించారని మండిపడ్డారు. పైగా డ్రామాలతో ఆ రైతులను నిలువునా మోసం చేస్తున్నారు. ఇది న్యాయమేనా అని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక, మిర్చి విషయంలో కూడా చంద్రబాబు రైతులను నమ్మించి మోసం చేశారని మాజీ ముఖ్యమంత్రి జగన్ పేర్కొన్నారు. మిర్చి కొనుగోలు అంశం కేంద్రం పరిధిలో లేకపోయినా, నాఫెడ్ కొనుగోలు చేస్తుందని మొదట నమ్మబలికారు. క్వింటాకు రూ.11,781కు కొంటామని చెప్పి, ఒక్కపైసా కూడా ఖర్చు పెట్టకుండా రైతన్నలను మభ్యపెట్టారని తెలిపారు. అన్నం పెట్టే రైతులకు కూటమి ప్రభుత్వం సున్నం రాసిందన్నారు. మా హయాంలో ధరల స్థిరీకరణ నిధి కింద రూ.3 వేల కోట్లు- పెట్టి, ఐదేళ్లలో రూ.7, 796 కోట్లు ఖర్చు చేశాం. చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుని కనీస మద్దతు ధరల జాబితాలో లేని పొగాకు సహా అనేక పంటల రైతులను ఆదుకున్నామన్నారు. మీరు కొత్తగా ఏం చేయకపోయినా, కనీసం మా విధానాన్ని కొనసాగించి ఉంటే రైతులకు ఊరట లభించేది కదా, పైగా ఈ ఏడాది బడ్జెట్లో రూ.300 కోట్లు కేటాయించడం దారుణమని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. అయితే, ధాన్యం, కోకో, పొగాకు, ఆక్వా రైతులు ఆయా జిల్లాల్లో ఆందోళనలు చేస్తుంటే, ఇప్పటికీ రోమ్ చక్రవర్తి ఫిడేలు వాయించినట్లుగా చంద్రబాబు వ్యవహరిస్తున్నారని వైఎస్ జగన్ మండిపడ్డారు. జనాభాలో 60 శాతం మంది ప్రజలు ఆధారపడే వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల అది తీవ్ర సంక్షోభానికి దారి తీస్తే, లక్షల మంది ఉపాధికి గండిపడితే దానికి బాధ్యత ఎవరు తీసుకుంటారని ప్రశ్నించారు. కాగా, వెంటనే కూటమి ప్రభుత్వం తరఫున మార్కెట్లో జోక్యం చేసుకోవాలన్నారు. కనీస ధరలు లభించని పంటల విషయంలో ప్రభుత్వమే జోక్యం చేసుకుని, మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని జగన్ మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు.








## తెలంగాణలో మూడ్రోజులు వర్షాలు

**హైదరాబాద్ మే 3(నిఘా న్యూస్):** తెలంగాణలో వాతావరణం ఒక్కోలా మారిపోతుంది. అప్పటి వరకు వేడి గాలులు, ఎండవేడిమితో అల్లాడిపోతున్న ప్రజలకు సాయంత్రం కాగానే చల్లటి వాతావరణం ఉపశమనాన్ని ఇస్తోంది. అంతేకాకుండా ఉన్నట్టుండి వర్షాలు కూడా పడుతున్నాయి. ఉదయం ఎండగా ఉంటూ సాయంత్రం వేళల్లో ఆహ్లాదకరమైన వాతావరణంతో ప్రజలకు ఊరట కలిగిస్తోంది. ఇదిలా ఉండగా తెలంగాణలో వర్షాలపై వాతావరణ శాఖ కీలక ప్రకటనచేసింది. పలు జిల్లాల్లో భారీ వర్షాలు ముంచెత్త నున్నట్లుపేర్కొంది. రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. బంగాళాఖాతంలో ఉత్తర, దక్షిణ ద్రోణి ప్రభావంతో ఈ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉదయం పూట ఎండలు దంచికొట్టినప్పటికీ సాయంత్రం వేళల్లో వర్షాలు పడే అవకాశం ఉంది. గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, ఈదురు గాలులతో కూడిన వర్షం పడనున్నట్లు వెదర్ రిపోర్ట్ చెబుతోంది. రాష్ట్రంలో ఏయే జిల్లాలో వర్షాలు పడతాయనే విషయాన్ని కూడా వాతావరణ వాఖ ప్రకటించింది. ముఖ్యంగా ఖమ్మం, మహబూబాబాద్ నల్లగొండ, వరంగల్, జనగాం, సూర్యాపేట, కొత్తగూడెం, ములుగు జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఎక్కువగా ఉంది. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తమంగా ఉండగాలని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు. మరోవైపు అకాల వర్షాలకు రైతులు అల్లాడిపోతున్నారు. ఇటీవల రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షం కురవగా పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికి రాకముందే వర్షానికి దెబ్బతినడంతో రైతులు బాధ వర్ణణాతీతమనే చెప్పుకోవాలి. ఈదురుగాలలు, ఉరుములు, మెరుపులతో పాటు- వడగళ్ల వర్షంతో పంటలకు అపారనష్టం వాటిల్లింది.

## 42 సార్లు ఢిల్లీ వెళ్లినా... నాలుగు పైసల లాభం రాలేదు

**మొదటి పేజీ తరువాయి...**

నోరు మెదపక పోవడం దుర్మార్గమని మండిపడ్డారు. మరోవైపు ఉపాధి హామీ కూలీలకు నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తోందని, వారి జీవితాలతో ఆడుకుంటుందని హరీష్‌రావు మండిపడ్డారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం, మరోవైపు కేంద్ర ప్రభుత్వం రెండు కలిసి ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని హరీష్‌రావు ఆరోపించారు. రాష్ట్రానికి మంజూరైనా నరేగా పనిదినాలను కేంద్ర ప్రభుత్వం సగానికి తగ్గించడం శోచనీయమని అన్నారు. 2024-25లో రూ.12.22 కోట్ల పనిదినాలు మంజూరు చేయగా, ఈ సంవత్సరం కేవలం రూ. 6.5 కోట్ల పనిదినాలకే పరిమితం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీకి చెరో 8 మంది ఎంపీలు ఉన్నా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే నరేగా పనిదినాలు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 4 నెలల వేతనాలు చెల్లించాలని హరీష్‌రావు కోరారు.

## లైరాదేవి ఆలయంలో తొక్కిసలాట

**ఆరుగురు భక్తుల దుర్మరణం**

**పనాజీ మే 3(నిఘా న్యూస్):** గోవాలోని లైరా దేవి ఆలయ జాతరలో జరిగిన తొక్కిసలాటలో ఆరు మంది మృతిచెందారు. మరో 50 మంది గాయపడ్డారు. శిర్గావ్‌లోని ఆ ఆలయంలో ఈ ఘటన జరిగింది. శనివారం తెల్లవారుజామున సుమారు 4 నుంచి 4.30 నిమిషాల మధ్య ఆలయంలో భక్తులు ఒక్కసారిగా ఒకరిపై ఒకరు తోసుకున్నారు. అర్ధరాత్రి అగ్నిదివ్య అనే కార్యక్రమం జరిగిన తర్వాత తొక్కిసలాట చోటుచేసుకున్నది. జాతరలో భాగంగా ఆలయ సమీపంలోని అగ్నిగుండం చుట్టూ భక్తులు తిరుగుతూ తమ కోర్కెల్ని చెప్పుకుంటారు. అగ్ని దివ్య చుట్టు తిరగడం ఇక్కడ సంప్రదాయం. ఇక కొందరు ఆ నిప్పుల కుప్ప మీద నడుస్తారు కూడా. అయితే తొక్కిసలాట జరిగిన సమయంలో భక్తులు అక్కడే ఉన్నారా లేదో స్పష్టంగా తెలియదు. కానీ జనం కిక్కిరిసిపోవడం వల్ల తొక్కిసలాట జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు.

## ఉగ్రవాదాన్ని... ప్రోత్సహిస్తున్న వారిని వదిలి పెట్టేదేలే

**మొదటి పేజీ తరువాయి...**

ట్రాక్ చేసి, శిక్షిస్తామని యావత్ భారతీయులకు హామీ ఇస్తున్నా అని అన్నారు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ముష్కరులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చినవారు పర్యాటకులను చుట్టు-ముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ యువకుడు ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలోనే భారత ప్రభుత్వం ఉగ్రవాదులకు, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పే దిశలో చర్యలు మొదలెట్టింది. సరిహద్దుల దగ్గర యుద్ధ వాతావరణం నెలకొంది. ప్రధాని నరేంద్ర మోదీ ఉగ్రవాదం గురించి తరచుగా స్పందిస్తూనే ఉన్నారు. శనివారం కూడా ప్రధాని మోదీ ఉగ్రవాదంపై మాట్లాడారు. ఉగ్రవాదులపై ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అంగోలా ప్రెసిడెంట్ జావో లూరెన్కో రాక సందర్భంగా ఆయనతో ఢల్లీలో ఉమ్మడి ప్రెస్ కాన్ఫిరెన్స్ జరిగింది. ఈ ప్రెస్ కాన్ఫిరెన్స్ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ దాదాపు రెండు దేశాలు 40 ఏళ్లుగా భాగస్వామ్యంలో కలిసి ముందుకు నడుస్తున్నాయి. అంగోలా స్వాతంత్య్ర కోసం పోరాడుతున్నపుడు ఇండియా నమ్మకం, స్నేహంతో అండగా నిలిచింది. ఆఫ్రికన్ దేశాల నుంచి మాకు గత పదేళ్లు ఎంతో వేగవంతమైన సహకారం అందింది. వ్యాపారం 100 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఎనిమిది దేశాల్లో ఒకేషనల్ -ట్రైనింగ్ సెంటర్లను తెరిచాము. ఓ ఐదు దేశాల్లో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్మాణంలో సహకరిస్తున్నాం. ఆఫ్రికాలో 17 కొత్త ఎంబసీలను తెరిచామని అన్నారు.

## రేపు ఆర్టీసీ కార్మికుల భారీ ర్యాలీ

**మే ఏడవ తేదీ నుండి ఆర్ టి సి సమ్మె**




**హైదరాబాద్ మే 3 (నిఘా న్యూస్):** ఆర్టీసీ కళాభవన్ నుండి బస్ భవన్ వరకు మే 5న ఆర్టీసీ కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించేందుకు సిద్ధమైనారు . మే 7 ఏడవ తారీఖు నుండి సమ్మెకు వెళ్తున్నాం కాబట్టి మన సత్తా ఏమిటో చూపిద్దాం అని కార్మిక సంఘం డిఎస్సీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యల సాధనకై చివరి పోరాటం చేద్దాం పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్ల తప్ప ప్రతి ఒక్కరూ వీక్లీ ఆఫ్ ఉన్నవారు స్పెషల్ ఆఫ్ లో ఉన్నవారు మొదటి షిఫ్ట్ డ్యూటీ చేసిన వారు నైట్ అవుట్ ఇన్కమింగ్ అయినవారు. తప్పనిసరిగా హాజరై ఈ చివరి ఉద్యమాన్ని విజయవంతం చేయాలని ప్రార్థన ముఖ్యంగా ఎలా విజయవంతం అయితే మనం అనుకున్న లక్ష్యం నెరవేరుతుంది. లేదంటే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంటుంది. తస్మాత్ జాగ్రత్త జేఏసీకి కట్టుబడి ఉండండి సమస్యల పరిష్కారముకై నడుం బిగించండి సమ్మెను విజయవంతం చేద్దాం రండి కదలిరండి ఉంటే డ్యూటీలో లేదంటే కవాతు ర్యాలీలో మధ్యాహ్నం మూడు గంటలకు ఆర్ టి సి కళాభవన్ దగ్గరికి వేలాదిగా వచ్చి మన ఉద్యోగుల ఐక్యతా చాటి చెప్పండి. జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. మేడ్చల్ జిల్లా జేఏసీ చైర్మన్ తెలంగాణ మజ్దూర్ యూనియన్ డిపో సెక్రెటరీ గోపు శ్రీనివాస్ పటేల్ హకింపేట్ డిపో జేఏసీ నాయకులు టీజేఎంయు సెక్రెటరీ దాసోజు నాగరాజు, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ సెక్రెటరీ రామచందర్, బీసీ అసోసియేషన్ సెక్రెటరీ నీలం వెంకటేష్ ఎంప్లాయిస్ యూనియన్ సెక్రెటరీ పి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్లను కొనలేమని తేల్చి చెప్పిన మిల్లర్లు

**రైతులకు తప్పని దొడ్డు రకం వడ్ల గోస**

**రైస్ మిల్లుకు వడ్ల ట్రాక్టర్ల తో క్యూ కట్టిన రైతులు**

**మద్దూర్ మే 3 (నిఘా న్యూస్):** దొడ్డు రకం వడ్లను అమ్మేందుకు రైతులకు గోస తప్పడం లేదని బోర్లలో నీళ్ళు అడుగంటి పంటలు ఎండిన భాదలో ఉన్న రైతులు ఆశించిన పంట రాకపోయినా చేతికి వచ్చిన కొద్దిపాటి పంటను అమ్మాలన్నా కొనుగోలు సెంటర్లు తీసుకోక పోవడంతో ఎక్కడ అమ్మాలో తెలియక రైతులు ఇబ్బందులకు గురౌతున్నారు. కల్లాల్లో ఉంటే వర్షం పడితే మొత్తానికే చేతికి రాకుండా పోతుందని ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోలేక ఆందోళనలో ఉన్న రైతులు ఆఫీసర్లపై మండిపడితున్నారు. దొడ్డు రకం వడ్లను కల్లాల్లో పెట్టి మిల్లర్ల వద్దకు వెళ్ళి కొనమని వేడుకుంటున్నారు. వడ్లను కొంటారా తగులబెట్టమంటారా అంటూ శనివారం అక్కడికి వచ్చిన సివిల్ సప్లై డీ టీ ఆనంద్ పై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 15 రోజులుగా కోస్గి మండలంలోని ఓ రైస్ మిల్లుల్లో కొంత అమ్మినా వారు టార్గెట్ ఐపోయిందని కొనబోమని తేల్చి చెప్పడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. దొడ్డు రకంపై ఇటు రైతులకు సమాదానం చెప్పలేక ఆఫీసర్లు మొఖం చాటేస్తున్నారు. మద్దూరు మండలంలో శుక్రవారం నుంచి 5 మిల్లుల్లో వడ్లను కొనేందుకు పర్మీషన్ వస్తుందని ఏపీఎం నారాయణ చెప్పడంతో అదే రోజు నుంచి వడ్ల ట్రాక్టర్లతో మిల్లులకు రైతులు బారులు తీరారు. సొంత కర్చుతో ట్రాక్టర్లను అద్దెకు తెచ్చామని ఆలస్యం అయ్యే కొద్ది కిరాయ భరించాలని వాపోతున్నారు. శనివారం ఉదయం వరకు సుమారు 60 కి పైగా ట్రాక్టర్లతో దాన్యం తెచ్చిన రైతులు అక్కడికి వచ్చిన డీటీ ఆనంద్ పై ఆగ్రహించారు. వాగ్వాదం జరగడంతో పోలీసులు జోక్యం చేసుకొని స్థానిక పద్మావతి రైస్ మిల్లు యజమానితో మాట్లాడి 20 ట్రాక్టర్లు తీసుకునేందుకు ఒప్పించారు. మిగతా 40 కి పైగా ట్రాక్టర్లతో రైతులు ఎదురుచూస్తున్నారు.



## కులగణపై కేంద్రం నిర్ణయం తెలంగాణ ప్రభుత్వ విజయం

**మొదటి పేజీ తరువాయి...**

స్పందించకపోయినప్పటికీ, ఇప్పుడు ప్రజల ఒత్తిడికి తలొగ్గి కులగణన చేపట్టేందుకు ఒప్పుకున్నట్టు తెలిపారు. ఇన్నాళ్లు రాష్ట్రంలో జరిగిన కులగణనను విమర్శించిన బీజేపీ ఇప్పుడు అదే మార్గాన్ని అనుసరించడాన్ని సానుకూల పరిణామంగా అభివర్ణిం చారు. రాష్ట్రంలోని బీసీలు ఎల్లప్పుడూ ప్రభుత్వానికి అండగా నిలవాలని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.

## ఐఎస్ఐ తీవ్రవాదాలకు... అడ్డాగా మారిన నల్గొండ

**రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు**

**మదర్సాలను కూడా పాఠశాలల తరహాలో తనిఖీ చేయాలి**

**రాష్ట్రంలో ఆలయాలపై ఘటనల వెనుక కుట్ర కోణం**

**బిజెపి ఎంపీ రఘునందన్ రావుఆరోపణలు**

**నల్గొండ మే 3 (నిఘా న్యూస్):** నల్గొండ జిల్లా రెండు రకాల తీవ్రవాదాలకు అడ్డాగా మారిందని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు సంచలన ఆరోపణలు చేశారు. నల్గొండలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నల్గొండ అత్యంత సున్నితమైన జిల్లా అని, ఇక్కడ వామపక్ష తీవ్రవాదంతో పాటు ఐఎస్ఐ సంబంధిత కార్యకలాపాలు కూడా కొనసాగుతున్నాయని ఆయన అన్నారు. ఈ రెండు రకాల తీవ్రవాద శక్తులు బీజేపీ ఎదుగుదలను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయని, అయినప్పటికీ తమ పార్టీ కార్యకర్తలు ప్రాణాలకు తెగించి పార్టీ కోసం పనిచేస్తున్నారని అన్నారు. ఇటీవల పహల్గామ్‌లో మతం పేరుతో హిందువులపై జరిగిన దాడిని ప్రస్తావిస్తూ, దేశంలో పరిస్థితులు ఎటువైపు వెళుతున్నాయో సమాజం ఆలోచించాలని అన్నారు. వివిధ పేర్లతో జిహాద్ జరుగుతోందని, మదర్సాల ద్వారా కూడా ఇలాంటి కార్యకలాపాలు సాగుతున్నాయని ఆయన ఆరోపించారు. పాఠశాలలు, కళాశాలలను తనిఖీ చేస్తున్నట్లే జిల్లా కలెక్టర్, ఎస్పీలు మదర్సాలను కూడా తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు. మదర్సాలలో ఎవరు నివసిస్తున్నారు, వారికి ఎలాంటి బోధనలు అందుతున్నాయనే విషయాలపై సమగ్ర విచారణ జరపాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. రాష్ట్రంలో కులగణన చేపట్టి ఆదర్శంగా నిలిచామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, మదర్సాల వ్యవహారంపై కూడా దృష్టి సారించాలని సూచించారు. నల్గొండ వంటి ప్రాంతాల్లో ఐఎస్ఐ ఉగ్రవాదులు నేరాలకు పాల్పడుతుంటే, జిల్లా అధికారులు మదర్సాలు, రోహింగ్యాలు, బంగ్లాదేశీయుల లెక్కల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో అధికారం మారినప్పుడల్లా ప్రభుత్వ యంత్రాంగం క్షేత్రస్థాయి వాస్తవాలను విస్మరించి పాలకులకు అనుకూలంగా పనిచేయడంలో విఫలమవుతోందని ఆరోపించారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ గుడి, సదాశివపేట, కొమురవెల్లిలలో ఇటీవల ఆలయాల్లో జరిగిన ఘటనలను రఘునందన్ రావు ప్రస్తావించారు. కొమురవెల్లి ఘటనలో మానసిక స్థితి సరిగా లేని వ్యక్తి విగ్రహంపై మూత్ర విసర్జన చేశారని, జిన్నారం ఘటనలో కోతులు విగ్రహాన్ని పడేశాయని పోలీసులు చెప్పడాన్ని ఆయన తప్పుబట్టారు. మానసిక స్థితి సరిగా లేని వ్యక్తులు కేవలం ఆలయాలనే ఎందుకు లక్ష్యంగా చేసుకుంటున్నారని, మసీదులు, చర్చిలలో ఇలాంటి సంఘటనలు ఎందుకు జరగడం లేదని ప్రశ్నించారు. కోతులు పడగొట్టేంత తేలికగా విగ్రహాలు ఉంటాయా అని ఆయన సందేహం వ్యక్తం చేశారు.

## అమరావతి నిర్మాణాన్ని... ఐదేళ్లు ఆలస్యం చేసిన మోడీ

**తిరుపతి మే 3(నిఘా న్యూస్):** గత ఐదు సంవత్సరాలుగా అమరావతి పనులు ఆగిపోయినందుకు ప్రధాని నరేంద్ర మోడీయే బాధ్యత వహించాలని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ డిమాండ్ చేశారు.. పనులు ఆగిపోవడంపై ఎందుకు చర్యలు తీసుకోలేదన్నారు. అమరావతి రీలాంచ్‌పై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. తిరుపతిలో మీడియాతో మాట్లాడిన ఆయన పది సంవత్సరాలకు రాజధాని నిర్మాణానికి పునాదిరాయి వేశారు. అయితే, దేశంలో కొత్త రాజధాని నిర్మాణానికి కేంద్రం నిధులు ఇవ్వాల్సింది.. అలా ఇవ్వకుండా అప్పు ఇప్పించడం ఎంతవరకు సమంజసం అని నిలదీశారు. అమరావతి పునఃనిర్మాణం సభలో ప్రధాని మోడీ ప్రత్యేక హోదా మాట ప్రస్తావనే లేదని దుయ్యబట్టారు నారాయణ. మరోవైపు కేంద్ర ప్రభుత్వం కుల గణన చేయడాన్ని సీపీఐ స్వాగతిస్తోందన్న నారాయణ. 2029 కల్లా కుల గణన పూర్తిచేసి బీసీ రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో కోడికత్తి, వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులు అలానే ఉన్నాయి.. ఆ కేసులను కూడి నిగ్గు తేల్చాలి అని సూచించారు. ఏపీ అభివృద్ధి పథాన్ని మెరుగు పరుస్తుందని నేను విశ్వసిస్తున్నాను. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజలకు, రాజధాని రైతులకు, కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన ప్రభుత్వ యంత్రాంగానికి, అధికారులకు, మంత్రులకు, ప్రజా ప్రతినిధులకు, కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లిన మీడియా, సోషల్ మీడియాకి కృతజ్ఞతాపూర్వక నమస్కారాలు తులిపారు.

## రహదారుల అభివృద్ధితోనే పెట్టుబడులు సాధ్యం

**మొదటి పేజీ తరువాయి...**



ఆనాడు కొందరు విమర్శించారని అన్నారు. మోదీ ప్రభుత్వం వచ్చాక రహదారుల నిర్మాణాన్ని వేగవంతం చేసిందని, కనెక్టివిటీ కోసం మోడీ ప్రభుత్వం ఎక్కువ నిధులు ఖర్చు పెడుతోందని పేర్కొన్నారు. పెట్టుబడులు వచ్చే అవకాశం ఉన్న అన్ని ప్రాంతాలకు రహదారులు నిర్మిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్- శ్రీశైలం మధ్య ప్రయాణ సమయం తగ్గించేలా రోడ్లు నిర్మాణం జరుగుతుందని తెలియజేశారు. హైదరాబాద్-విజయవాడ మధ్య ఆరు లైన్ల రహదారికి యత్నిస్తున్నామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం మౌలిక వసతుల అభివృద్ధి కోసం లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నారని కిషన్ రెడ్డి తెలిపారు. గత 10 సంవత్సరాలలో జాతీయ రహదారుల నిర్మాణం వేగంగా సాగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే, అన్ని రాష్ట్రాలరాజధానులను జాతీయ రహదారులతో అనుసంధానం చేయడానికి కేంద్రం కృషి చేస్తున్నది. ఈ నిర్మాణం వెనుక ఉన్న ముఖ్యమైన అంశం తెలంగాణలో జాతీయ రహదారుల విస్తరణ. 2014 వరకు రాష్ట్రంలో 2,500 కిలోమీటర్ల జాతీయ రహదారులు ఉండగా, ప్రస్తుతం 5,200 కిలోమీటర్ల జాతీయ రహదారులు ఉన్నాయని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ విస్తరణ తెలంగాణలోని 32 జిల్లా కేంద్రాల గుండా జాతీయ రహదారుల అనుసంధానానికి తోడ్పడిందని అన్నారు. హైదరాబాద్-శ్రీశైలం రోడ్డు నిర్మాణం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం ద్వారా ప్రయాణానికి సంబంధించిన దూరం తగ్గించబడుతుంది. దీనితో పాటు, హైదరాబాద్-విజయవాడ మధ్య జాతీయ రహదారికి 6 లేన్‌ల నిర్మాణం కూడా జరుగుతుందని ఆయన చెప్పారు. జాతీయ రహదారుల నిర్మాణం జరుగుతున్న ప్రాంతాల్లో కొన్ని చోట్ల భూ సేకరణ సమస్యలు తలెత్తుతున్నాయి. భూ సేకరణ ఆలస్యం అయితే, నిర్మాణం కూడా ఆలస్యం అవుతుందని కిషన్ రెడ్డి తెలిపారు. ఎంత త్వరగా భూమి సేకరించబడితే, అంత త్వరగా రహదారుల నిర్మాణం పూర్తి అవుతుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వేలాదిమంది కోట్లతో వందల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం జరుగుతుంది. తెలంగాణకు సంబంధించి 5 ప్రధాన కారిడార్ల నిర్మాణానికి లక్ష కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయని కిషన్ రెడ్డి తెలిపారు.

## పిడికెడు మట్టి, చెంబెడు నీళ్లు... నిండు సభలో ప్రధాని అబద్ధాల ప్రచారం

**కడప మే 3 (నిఘా న్యూస్):** సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అమరావతిలో మోడీ, బాబుల అబద్ధాలు, బూటకపు మాటలపై శుక్రవారంవిలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ ప్రెస్ మీట్ లో సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ.రామ్మోహన్, వి.అన్వేష్, జిల్లా కమిటీ సభ్యులు కే.శ్రీనివాసులు రెడ్డి, బి.దస్తగిరి రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని అమరావతిలో, రెండవసారి రాజధాని నిర్మాణం కోసం, శంకుస్థాపన దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లు మరో మారు శంకుస్థాపనలు చేస్తూ రాష్ట్ర ప్రజలకు అబద్ధాలు, బూటకపు మాటలు చెప్పారని తీవ్రంగా విమర్శించారు. గత 10 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం నుండి నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణం కోసం నిధులు ఇతోదికంగా ఇచ్చామని బహిరంగ సభలో దేశ ప్రధాని అబద్ధాలు చెప్పారని, నిజానికి కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రజలు కట్టిన టాక్స్ లలో 50 శాతానికి పైగా రాష్ట్ర వాటాగా రావాల్సిన నిధులు కూడా సక్రమంగా ఇవ్వలేదని, అవాస్తవాలు ప్రజలకు చెప్పారని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, లోకేష్ లు ఖండించలేదని వారు ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ కడప జిల్లాకు ఉక్కు పరిశ్రమ, కొప్పర్తి ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి ప్రస్తావన చేశారని, కానీ కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం పనులు ఎప్పుడు చేపడతారో, నిధులు ఎంత కేటాయిస్తారో చెప్పలేదన్నారు. కొప్పర్తి ఇండస్ట్రియల్ కారిడార్ కు వచ్చిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను 300 కోట్ల రూపాయలు నిధులు, ఆర్ జి బి బ్యాంకును విజయవాడకు తరలించుకొని పోయారని, రాయలసీమ అభివృద్ధిని అంతా రాజధానికి తరలిస్తున్నారని, పూర్తిగా మాయమాటలు మాట్లాడారని వారు ఎద్దేవ చేశారు. 5 వేల ఎకరాలలో రాజధాని నిర్మాణానికి సరిపోతుందని, రాజధాని నిర్మాణ నిపుణులు ఒకపక్క తెలియజేస్తూ ఉంటే, 34 వేల ఎకరాలు సేకరించినారని, ఇది ఎవరి ప్రయోజనాల కోసం అనేది అనుమానంగా ఉందని రైతులు చేసిన త్యాగాలు, వారిచ్చిన భూములు, కార్పొరేట్ సంస్థలకు, బడా పారిశ్రామిక వేత్తలకు, అధికార పార్టీ మంత్రులకు, ప్రభుత్వ అనుకూల వ్యాపారవేత్తలకు, కారు చౌకగా కట్టపెట్టేందుకే ఇంత పెద్ద ఎత్తున భూసేకరణ చేశారని వారు ఆరోపించారు. గతంలో ఇదే సీఎం, ఇదే ప్రధానిని పిలిపించి శంకుస్థాపన అట్టహాసంగా రాజధాని పైలాన్ ప్రారంభించిన ఆర్థిక సహాయ ఊసేఎత్తలేదని గుర్తు చేశారు. నాడు పిడికెడు మట్టి, చెంబెడు నీళ్లు తప్ప ప్రధాని రాష్ట్రానికి ఏమీ నిధులు విదిలించలేదని, ఈ విషయాలు బాబు మరిచారా అని వారు ప్రశ్నించారు. మోడీ నాయకత్వంలోని బిజెపి, ఎన్డీఏ ప్రభుత్వాలు మరోసారి మాయమాటలతో, అబద్దాలతో, ఆంధ్రుల ను మోసం చేశారని వారు అన్నారు. అప్పులు తెచ్చి రాజధాని నిర్మిస్తే వడ్డీతో సహా ప్రజలపై భారాలు పడతాయని ఇప్పటికే ప్రజలపై మోయలేని టాక్స్ లు పన్నులు, కరెంటు బిల్లులు, సేవ బిల్లులు, రకరకాల పేరిట ప్రజలపై మోయలేని భారం వేశారని ఆయన వాపోయారు.

# చట్టంపై అవగాహన ఉంటేనే హక్కులు సాధించుకోవచ్చు

### నారాయణపేటలోని పలు గ్రామాలలో న్యాయ విజ్ఞాన సదస్సు





**నారాయణపేట, మే3 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో శనివారం బోయిన్పల్లి, అప్పకపల్లె గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ విజ్ఞాన సదస్సును పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.సురేష్ డిఫెన్స్ కౌన్సిల్ కే. లక్ష్మి కాంత్ గౌడ్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ నాగేశ్వరి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్, డిఫెన్స్ కౌన్సిల్ వారు మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు కల్పించిందన్ని అన్నారు. ప్రజలు వాటిపై అవగాహన కలిగి ఉన్నప్పుడే తమ హక్కులను నిర్భయంగా పొందుతారని తెలిపారు. ప్రజలందరు సమానమే ఉన్నవాళ్లు, పేదవాళ్ళు అని తేడా లేదు, పేదరిక నిర్మూలనా, సంక్షేమ పథకాలు, సామాజిక భద్రత ప్రజలు చైతన్యంగా ఉంటేనే అన్ని హక్కులు సాధ్యమవుతయని పేర్కొన్నారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా పేదలకు ఉచిత న్యాయాన్ని ప్రజల వద్దకు పొందవచ్చు అన్నారు. వారు మాట్లాడుతూ చిన్న పిల్లలకు 18ఇయర్స్ నిండకముందే వారికీ పెళ్లిళ్లు చేస్తున్నారని తెలిపారు. అక్షరాస్యత చట్టపరమైన అవగాహన ముఖ్యంగా, సమాజంలోని బలహీన వర్గాలకు హక్కులు, బాల్యవివాహాలు, బాలకార్మిక చట్టాలు, తమ పిల్లలకు చిన్నవయస్సులో పెళ్లిళ్లు చేస్తే పెద్దవారిదే తప్పుగా తల్లితండ్రుల నిర్వహణ, స్త్రీ, పురుష ఆధిక్యత, మహిళలకు రక్షణ చట్టం ఉన్నదని నిత్యవసర సరుకుల చట్టం ద్వారా ప్రతి ఒక్క వ్యక్తి తమ రసీదులను జాగ్రత్తపరచుకొని నష్టం నీకు వారిని ఎదుర్కోకుండా తమను తాను కాపాడుకోవాలని తెలిపారు. వరకట్న వేదింపులు, సఖి సెంటర్, వోల్డీగే హెూమ్, గవర్నమెంట్ నుంచి వచ్చే బెనిఫిట్స్ ప్రయోజనాలపై అవగాహన న్యాయపరమైన రక్షణ, చట్టపరమైన అవగాహన, ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి, అమలు వంటివి న్యాయ సేవా సంస్థ చట్టాలపై ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి అమలు వంటివి, న్యాయ సలహాల కోసం 15100 నెంబర్ కు ఫోన్ చేసి తమ సమస్యను చెప్తే ఈ సంస్థలో పరిష్కారం చూపడం జరుగుతుందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.సురేష్ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్. లక్ష్మిపతి గౌడ్ అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ నాగేశ్వరి పంచాయత్ సెక్రటరీ ఎండి జావీద్ విజయ కుమార్ పార లీగల్ వాలంటీర్, రూపిక, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లిలో ఎఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

### విద్య, వైద్య, ఉపాధి హక్కుల సాధనకై నిరంతర పోరు



**బోడుప్పల్, మే 3 (నిఘా న్యూస్):** విద్య, వైద్య, ఉపాధి హక్కుల సాధనకై నిరంతర పోరు సల్పించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) మాజీ రాష్ట్ర నాయకులు సోమరాజు పిలుపు నిచ్చారు. ఎఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎఐవైఎఫ్ మేడిపల్లి మండల సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ నగర్ లో యువజన సంఘ జెండాను సోమరాజు ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు సోమరాజు, ఎఐవైఎఫ్ మేడిపల్లి మండల కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ మన దేశ భవిష్యత్ ను తీర్చిదిద్దడంలో యువత పాత్ర ప్రధానమైనదన్నారు. యువతరంలో ప్రగతిశీల, అభ్యుదయ భావాలను, దేశభక్తి, లౌకిక ప్రజాస్వామిక ఆలోచనలను, నైతిక విలువలను, మానవత్వాన్ని పాదుకొల్పడానికి అఖిల భారత యువజన సమాఖ్య నిరంతరం కృషి సల్పుతున్నదన్నారు. దేశం కోసం ప్రాణార్పణ చేసిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్, చంద్రశేఖర్ ఆజాద్, సుభాష్ చంద్రబోస్ లాంటి అమరవీరుల వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని స్వాతంత్ర్యోద్యమంలో యువకులను సమీకరించి వీరోచితమైన పోరాటం జరిపారు. ఈ కార్యక్రమంలో ఇస్తారి, ఖాదర్, పృధ్వి, నాగచైతన్య, ఎషూ, అఖిలేష్ ప్రశాంత్, వంశి, దుర్గ, సాయి తదితరులు పాల్గొన్నారు.

## నిమిషాంభికాదేవిని దర్శించుకున్న ఎంపీ బైరెడ్డి శబరి



**నంద్యాల, మే 3 (నిఘా న్యూస్):** కర్ణాటక రాష్ట్రం బెంగళూరు – మైసూర్ నగరాల మధ్య శ్రీ రంగ పట్నం మేజర్ గ్రామ పంచాయతీలో వెలసిన శ్రీ నిమిషాంభికదేవి అమ్మవారికి నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు,లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రత్యేక పూజలు చేశారు. శనివారం మైసూర్ కు వెళ్లుతూ మార్గ మధ్యలో ఉన్న పురాతన, ప్రఖ్యాతిగాంచిన శ్రీ నిమిషాంబదేవి అమ్మవారి ఆలయంకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చేరుకోగానే అమ్మవారి ఆలయ అధికారులు, పూజారులు స్వాగతం పలికి అమ్మవారికి విశేష పూజలు చేయించారు. అనంతరం ఆలయ మర్యాదలతో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని సన్మానం చేసి తీర్థ ప్రసాదం అందించి శ్రీ నిమిషాంభ అమ్మవారి చిత్రపటం అందించారు.

## ఉప్పల్ ఫ్లై ఓవర్ పనులు వేగవంతం చేయించండి

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన బిజెపి నేతలు



**ఉప్పల్, మే 3 (నిఘా న్యూస్):** ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులను వేగవంతం చేయాలని కోరుతూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని శనివారం బిజెపి నాయకులు శామీర్ పేట్ ధర్మారెడ్డి, డివిజన్ అధ్యక్షులు మార్నేని ఫణిందర్, బిజెపి సీనియర్ నాయకులు తీగ విఠల్ రావు ముదిరాజ్ తదితరులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ ఉప్పల్ ఎలిమిటెడ్ కారిడార్ పనులు వేగవంతం అయ్యేలా సంబంధిత అధికారులతో మాట్లాడినట్లు ఆయన వారికి వివరించారు. త్వరితగతిన పూర్తి అయ్యేలా అవసరమైన చర్యలు చేపడతామని వారికి హామీ ఇచ్చారు. సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి పనులు సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ఆడెపు రమేష్, ఉప్పల్ స్థానికులు నరసింహారావు, వెంకటయ్య గౌడ్, నర్సిరెడ్డి, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫేక్ లోన్ యాప్స్‌తో జాగ్రత్తగా ఉండండి

### రైల్వే కోడూరు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు



**రైల్వేకోడూరు, మే 3(నిఘా న్యూస్):** ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేకుండా రుణం ఇస్తామంటే ఆశపడొద్దని రైల్వే కోడూరు గ్రామీణ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. శనివారం రైల్వే కోడూరులో ఆయన మాట్లాడుతూ, నకిలీ లోన్ యాప్స్ ని నమ్మొద్దన్నారు. మీకు సంబంధించిన పూర్తి వివరాలను సైబర్ మోసగాళ్లు తమ చేతుల్లో ఉంచుకుని కష్టాల పాలు చేస్తారని హెచ్చరించారు. సులభంగా రుణం మంజూరు చేసి తరువాత మీ సర్వస్వం దోచుకుంటారని అన్నారు.

## నిర్దేశించిన లక్ష్యాలను ఆరోగ్య కేంద్రాలు సాధించాలి

### డీఎంహెచ్ఓ డాక్టర్ బి. సాంబశివరావు



**వరంగల్, మే 3 (నిఘా న్యూస్):** ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆదేశించారు. శనివారం చెన్నారం, వర్ధన్నపేట, వడ్లకొండ పర్వతగిరి ఆరోగ్య కేంద్రాల్లో ఆకస్మికంగా పర్యటించారు. వైద్యాధికారులను, వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన గురించి వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలన్నారు. మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలన్నారు. అనవసరమైన శస్త్రచికిత్సలు చేయకుండా సాధారణ ప్రసవాలు జరిగేటట్లు ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పల్లె దవఖాన డాక్టర్లు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నీటి సరఫరాకు సిద్ధమైన బంధం కొమ్ము రిజర్వాయర్

### 10కోట్ల వ్యయంతో రెండు మిలియన్ లీటర్ల సామర్థ్యం
### 30 వేల జనాభాకు నీటి సరఫరా
### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**అమీన్‌పూర్, మే 3 (నిఘా న్యూస్):** అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బంధం కొమ్ము కృష్ణ బృందావన్ కాలనీలో 20 లక్షల లీటర్ల సామర్థ్యంతో నిర్మించిన నూతన రిజర్వాయర్‌ను అతి త్వరలో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, జలమండలి అధికారులతో కలిసి రిజర్వాయర్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల క్రితం వరకు అమీన్పూర్ పరిధిలో నిత్యం మంచినీటి కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే వారిని తెలిపారు. 2014 నుండి నేటి వరకు ప్రణాళికాబద్ధంగా నూతన రిజర్వాయర్లు నిర్మిస్తూ ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందిస్తున్నామని తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుభవంగా నూతన కాలనీలకు సైతం మంచినీరు అందించేందుకు ప్రణాళికల సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలోనే బంధం కొమ్ములో 20 లక్షల లీటర్ల సామర్థ్యం తో 10 కోట్ల రూపాయలతో 8 కిలోమీటర్ల పైపు లైన్ సామర్థ్యంతో 30 వేల మంది జనాభాకు మంచినీటిన అందించేందుకు రిజర్వాయర్ నిర్మించడం జరిగిందని తెలిపారు. అతి త్వరలో రిజర్వాయర్ ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. మున్సిపల్ పరిధిలో ఐదు రిజర్వాయర్ల నిర్మాణాలు చేపట్టగా మూడింటినీ ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తు అవసరాల అనుగుణంగా రిజర్వాయర్లను నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, జలమండలి జిఎం సుబ్బారాయుడు, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, డీజిఎం చంద్రశేఖర్, మేనేజర్ పూర్ణేశ్వరి, సీనియర్ నాయకులు గోపాల్, ఉపేందర్ రెడ్డి, రాజు, కొల్లూరి మల్లేష్, యూసుఫ్, మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో ఉస్మాన్ నగర్ పంపు హౌస్ ప్రారంభం






- నూతన రిజర్వాయర్‌తో 27,497 ఇళ్లకు మంచినీటి సరఫరా
- 30 కోట్ల ఖర్చు.. 20 కిలోమీటర్ల పైపులైన్
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**రామచంద్రాపురం, మే 3 (నిఘా న్యూస్):** శర వేగంగా విస్తరిస్తున్న తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్ నగర్ లో మంచినీటి కొరతను తీర్చేందుకు శాశ్వత ప్రాతిపదికన నిర్మించిన నూతన రిజర్వాయర్ ను అతి త్వరలో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్ నగర్ లో 30 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 60 లక్షల లీటర్ల సామర్థ్యంతో 20 కిలోమీటర్ల పైపులైన్ తో నిర్మించిన రిజర్వాయర్లను శనివారం ఎమ్మెల్యే జిఎంఆర్ పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. నూతన రిజర్వాయర్ ద్వారా ఉస్మాన్ నగర్ పరిధిలోని 55 కాలనీలకు మంచినీటి సరఫరా అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్టు తెలిపారు. ప్రతి ఒక్కరికి రక్షిత మంచినీరు అందించాలన్న సమున్నత లక్ష్యంతో నూతన రిజర్వాయర్లను నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రజలకు కనీస అవసరాలు అయినా విద్యుత్తు, మంచినీరు అంతరాయం లేకుండా అందించినప్పుడే మరిగైన ప్రజా పాలన అందించినట్లు అవుతుందని తెలిపారు. అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న తమకు ప్రజలు సంపూర్ణ సహకారం అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి జిఎం సుబ్బరాయుడు, డీజీఎం లు చంద్రశేఖర్, శిరీష, తెల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, కమిషనర్ సంగారెడ్డి, స్థానిక నాయకులు ఉమేష్, రవీందర్ రెడ్డి, నరసింహ, శ్యామ్ రావు, దేవేందర్ యాదవ్, శ్రీనివాస్, మల్లారెడ్డి, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పదిలో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

- కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఫలితాలు
- విద్యార్థులను అభినందించిన ప్రధానోపాధ్యాయులు సత్యప్రసాద్



**మేడిపల్లి, మే 3 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి ప్రభుత్వ పాఠశాల 10వ తరగతి విద్యార్థులు అత్యద్భుత ప్రతిభ కనబరిచి 80 శాతం ఉత్తీర్ణులయ్యారు. 84 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 67 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. వై.రక్షిత 600 మార్కులకు 555 మార్కులు సాధించి స్కూల్ టాపర్ గా నిలిచింది, డి.మాధురి 525 మార్కులు సాధించి రెండవ స్థానంలోనూ జి.వరుణ్ కుమార్ 514 మార్కులు సాధించి మూడో స్థానంలో పాఠశాల టాపర్లుగా నిలిచారు. అలాగే ఎల్.కృష్ణ 512, నవ్య శ్రీ 510, ప్రియాంక 507 మార్కులు సాధించి మేడిపల్లి ప్రభుత్వ పాఠశాల సత్తాను చాటారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సత్య ప్రసాద్ మాట్లాడుతూ మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంచి మార్కులను సాధించి ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఫలితాలు సాధించడం గర్వించదగ్గ విషయం అన్నారు. విద్యార్థులు అన్ని రంగాలలో విజయాన్ని సాధిస్తూ ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలను తేవాలని కోరారు. అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ విజయానికి కారణమైనటువంటి ఉపాధ్యాయులకు, వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రమాద బాధితుడికి 'మార్పు' స్వచ్ఛంద సంస్థ సాయం

### సిపిఐ(ఎం) సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్య నారాయణ రెడ్డి



**వైరా, మే 3 (నిఘా న్యూస్):** ముగ్గురు ప్రాణాలను బలి తీసుకున్న గ్యాస్ సిలిండర్ లీకేజీ దుర్ఘటన బాధితుడు గుత్తికొండ వినోద్ కుమార్ కుటుంబానికి తగిన న్యాయం చేయాలని సిపిఐ(ఎం) సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్య నారాయణ రెడ్డి డిమాండ్ చేశారు. ఇటీవల తల్లడ మండలం పాత మిట్టపల్లి గ్రామంలో గ్యాస్ సిలిండర్ లీకై మంటలు వ్యాపించడంతో గుత్తికొండ వినోద్, నాయనమ్మ సుశీల, ఇద్దరు కుమారులు వరుణ్, తరుణ్, ఇద్దరు మేనకోడళ్ళు లింసి, ప్రిన్సి మొత్తం ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో నాయనమ్మ సుశీల, ఇద్దరు కుమారులు వరుణ్, తరుణ్ ముగ్గురు చికిత్స పొందుతూ మరణించారు. ఇద్దరు మేనకోడళ్ళు లింసి, ప్రిన్సి హైదరాబాద్ ఉస్మానియా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. వారి పరిస్థితి ఇంకా విషమంగానే ఉన్నది. హాస్పిటల్ ఖర్చులు భరించలేక గుత్తికొండ వినోద్ ఇంటి వద్దనే చికిత్స పొందుతున్నాడు. సిపిఐ(ఎం) బృందం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, తల్లడ మండలం కార్యదర్శి ఐనాల రామలింగేశ్వరరావు, సీనియర్ నాయకులు ఇందొజు సత్యమూర్తి, షేక్ అక్బర్, కళ్యణపు కృష్ణయ్య శనివారం పాత మిట్టపల్లి గ్రామం వెళ్ళి తీవ్ర గాయాలతో ఇబ్బంది పడుతున్న గుత్తికొండ వినోద్ ను పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. మార్పు స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు గుడిమెట్ల మోహన్ రావు, రజిత 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గుడిమెట్ల రజిత మాట్లాడుతూ గ్యాస్ కంపెనీ నిర్లక్ష్యం ముగ్గురు ప్రాణాలను బలి తీసుకుందని, ఇంకా ఇద్దరు పిల్లలు పరిస్థితి విషమంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. జరిగిన దుర్ఘటనకు గ్యాస్ కంపెనీ పూర్తి బాధ్యత వహించాలని, బాధితులకు ఇన్సూరెన్స్ డబ్బులు ఇప్పించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇటువంటి సంఘటనలు మరలా జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వినోద్ భార్య రేవతి, అమ్మ నిర్మల, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## చిలుకానగర్‌లో జోనల్ కమిషనర్ పర్యటన



**చిలుకానగర్, మే 3 (నిఘా న్యూస్):** చిలుకానగర్ డివిజన్‌లో ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ శనివారం ఉదయం ఉప్పల్ సర్కిల్ అధికారులతో కలిసి మండే మార్కెట్ నుండి స్వామి వివేకానంద విగ్రహం వరకు పాదయాత్ర చేసి సమస్యలను పరిశీలించారు. కావేరి నగర్ వద్ద కొనసాగుతున్న స్ట్రామ్ వాటర్ పనులు అసంపూర్తిగా ఉందని కాంట్రాక్టర్ బిల్లు ఇవ్వొద్దని అధికారులకు సూచించారు. నిర్మాణం కొనసాగుతున్న ప్రాంతాల్లో నిర్మాణదారులు రోడ్లపై వేస్తున్న మెటీరియల్ రోడ్డుపై వేసి వదిలేసిన వారికి ఫైన్ వేయలేదని ప్రశ్నించారు. పారిశుద్ధ్య కార్మికులతో జోనల్ కమిషనర్ మాట్లాడి విధులు సక్రమంగా జరుగుతున్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఉప్పల్ చిల్కానగర్ ప్రధాన రహదారి ని ఆక్రమించుకున్న ఫుట్ పాత్ కబ్జాలను తొలగించేందుకు ఉప్పల్ ట్రాఫిక్ అధికారులతో కలిసి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, ఏ ఎమ్ హెచ్ ఓ రంజిత్, టౌన్ ప్లానింగ్ ఏసిపి విజయశ్రీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప్పల్ మినీ శిల్పారామంలో అలరించిన నృత్య ప్రదర్శనలు



**ఉప్పల్,మే3 (నిఘా న్యూస్):** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం అర్చన గుట్టి శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. గణేశా పంచరత్న, సరోజ దళ నేత్రి, మాధవ మాధవ, భో శంభో, ఒకపరి కొకపరి, పద్మావతి పరిణయం నృత్య రూపకం అంశాలను సహస్ర, కీర్తన, హంసిని, సింధూర, శ్రీహిత, సుదీక్ష, హర్షిని, తనిష్క, రుహానిక, తాన్విశ్రీ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. వెంకట్ రెడ్డి చైర్మన్ జివి ఆర్ కల్చరల్ ఫౌండేషన్, ఊర్వశి అంబటి కూచిపూడి కళాకారిణి ముఖ్య అతిథులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

## కుబీర్ మాజీ ఎంపీటీసీ సేవలు చిరస్మణీయం



**లోకేశ్వరం, మే 3 (నిఘా న్యూస్):** కుబీర్ మాజీ ఎంపీటీసీ, పీఏసీఎస్ డైరెక్టర్ వత్సలబాయి సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని బీఆర్ఎస్ ముధోల్ నియోజకవర్గ సమన్వయ సమితి సభ్యుడు డా. కిరణ్ కొమ్రేవర్ అన్నారు. ఆమె ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకొని ఆ కుటుంబ సభ్యులకు కలిసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. గ్రామంలో ఏ సమస్య ఏర్పడినా పరిష్కారానికి ఆమె ముందుండి నడిచేదని గుర్తు చేశారు.

## నీట్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్



**శామీర్‌పేట, మే 3 (నిఘా న్యూస్):** నీట్ పరీక్షా కేంద్రాలలో అభ్యర్థులకు సులువుగా తెలిసేలా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం తెలిపారు. శనివారం కూకట్ పల్లిలోని జెఎన్ టియు కాలేజీలో ఏర్పాటు చేసిన నీట్ పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టరు గౌతం తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలలో అభ్యర్థులకు సులువుగా తెలిసేలా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా ప్రతి పరీక్షా హాలులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని తెలిపారు. అభ్యర్థుల హాల్ టికెట్లను పరిశీలించి ఎగ్జామ్ సెంటర్లోకి పంపాలన్నారు. మెడికల్ కిట్లు, అంబులెన్స్ అందుబాటులో ఉంచాలన్నారు. అవసరమైన ఏర్పాట్లన్ని సజావుగా పూర్తి చేసారా అని కలెక్టరు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెఎన్ టియు వైస్ ప్రిన్సిపల్ పద్మజ. అధికారులు, ఆర్డీవో శ్యాంప్రకాష్ పోలీసు అధికారులు, పరీక్షా కేంద్రాలకు డ్యూటీ మేజిస్ట్రేట్లుగా నియమించిన కూకట్ పల్లి, దుండిగల్, బాలానగర్, మూడుచింతలపల్లి, ఘట్ కేసర్, మల్కాజిగిరి తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్ మెయిన్ రోడ్ లో నూతనంగా నెలకొల్పిన "వైష్ణవి గ్రాండ్" ఫుడ్ కోర్ట్ ను శనివారం రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడ బోయిన గిరిబాబు లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బజాజ్ జగన్నాథ్ గౌడ్,టి. ప్రవీణ్ మైస నవీన్, బజార్ పద్మారావు గౌడ్, షామీర్పేట్ హనుమంత్ రెడ్డి, శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.
- ఉప్పల్, మే 3 (నిఘా న్యూస్):

## శిల్పా లేఅవుట్.. ఫ్లైఓవర్ పనులు పరిశీలించిన కమీషనర్



**శేరిలింగంపల్లి, మే 3 (నిఘా న్యూస్):** జి.హెచ్.ఎం.సి కమిషనర్ అర్వి కర్ణన్, జోనల్ కమిషనర్ హేమంత్ సహదేవరావు శాఖాపరమైన అధికారులతో కలిసి,గచ్చిబౌలి నుండి కొండాపూర్ వరకు జరుగుతున్న ఫేజ్-2 శిల్పా లేఅవుట్ ఫ్లైఓవర్ పనుల పురోగతిని సమీక్షించారు. ఈ నెలాఖరు నాటికి పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియ పూర్తయిన తర్వాత సర్వీస్ రోడ్డు పూర్తవుతుందని ప్రాజెక్ట్ ఇంజనీర్లు ఆయనకు తెలియజేశారు. హెచ్ -సిటీ ప్రాజెక్ట్‌లో భాగంగా ఖాజాగూడ జంక్షన్‌లోని ప్రతిపాదిత ఫ్లైఓవర్ మరియు అండర్ పాస్ స్థలాన్ని కమిషనర్ సందర్శించారు. మల్కం చెరువు వద్ద, పారిశుధ్యం వీధి కుక్కల బెడద గురించి వాకర్ల ఫిర్యాదులకు ప్రతిస్పందనగా, సమస్యలను పరిష్కరించాలని ప్రజల భద్రత, సౌకర్యాన్ని నిర్ధారించాలని ఆయన అధికారులను ఆదేశించారు. సరస్సులోకి వర్షపు నీరు ఎలా వస్తుందో కూడా ఆయన ఆరా తీశారు. దుర్గం చెరువు సమీప నివాస ప్రాంతాల నుండి నీరు వస్తున్నట్లు అధికారులు వివరించారు. సరస్సులోకి వర్షపు నీరు రాకుండా నిరోధించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. తనిఖీ సమయంలో, డీసీ ప్రశాంతి, ఎస్సి శంకర్, ఇతర అధికారులు కమిషనర్‌తో కలిసి పాల్గొన్నారు.

## వర్ష బీభత్సంతో విద్యుత్‌కు అంతరాయం



**నాచారం, మే 3 (నిఘా న్యూస్):** నాచారం డివిజన్ అన్నపూర్ణ కాలనీ గొల్ల ముత్యాలు బావి వద్ద వర్షం, ఈదుల గాలులకు చెట్టు విరిగిపడి విద్యుత్ తీగలపై చెట్టు కమ్మలు విరిగిపడి విద్యుత్ నిలిచిపోయింది సుమారుగా రెండు మూడు గంటలు విద్యుత్ నిలిచి పోవడంతో అటు వర్షం విద్యుత్ ఆగిపోవడం తో స్థానికులుకు సమస్యగా మారి ఇబ్బంది పడ్డామని వేసవికాలం కావడం రెండు మూడు రోజులుగా భీభత్సమైన ఎండ చిన్న వర్షానికి రోడ్డు జలమయం డ్రైనేజీలు పొంగి పొరులుతున్నాయి. ఇదే సమయంలో గాలుల వల్ల చెట్లు విరిగిపడి విద్యుత్ తీగలపై చెట్ల కొమ్మలు విరగడం విద్యుత్ నిలిచి పోవడం సమస్యగా మారిందని స్థానికుడు పల్లెర్ల నరేష్ అన్నారు. ఇకనైనా అధికారులు ముందు జాగ్రత్త తీసుకుని చెట్ల కొమ్మలను తొలగించి అంతరాయం కలగ కుండా చూడాలని తెలిపారు.

## విహెచ్ పట్టుదలతోనే బతుకమ్మ కుంట పునరుద్ధరణ

### నిధులు విడుదల చేసి పునరుద్ధ రించడం పట్ల హర్షం

### ప్రభుత్వాన్ని అభినందించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే కాలేరు



**అంబర్‌పేట, మే 3(నిఘా న్యూస్):** అన్ని అడ్డంకులు తొలగిపోయి అంబర్ పేట బతుకమ్మకుంటను ప్రభుత్వం పునరుద్ధరించడం అభినందనీయమని స్థానిక శాసన సభ్యుడు కాలేరు వెంకటేష్ అన్నారు. బతుకమ్మ కుంటలో జరుగుతున్న పునరుద్ధరణ పనులను డివిజన్ కార్పొరేటర్ బి.పద్మ, హైడ్రా అధికారులతో కలిసి ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ శనివారం పరిశీలించారు. కుంటలో చేపడుతున్న పనుల వివరాలను ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 40 సంవత్సరాల క్రితం అంబర్ పేట చుట్టుపక్కల ప్రాంతాల ఆడపడుచులు బతుకమ్మలను ఆడి చివరకు ఈ కుంటలో వేసేవారని చెప్పారు. అటువంటి కుంట చాలా వరకు ఆక్రమణలకు గురై కుంట కనిపించ కుండా పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ నేపథ్యంలో ఎన్నో ఏండ్లుగా ఉన్న లిటికేషన్ పై కొట్లాడిన మాజీ రాజ్యసభ సభ్యుడు వి. హనుమంతరావు ప్రేరణ, పట్టుదలతో ఈరోజు మళ్లీ బతుకమ్మ కుంటను పునరుద్ధరిస్తున్నారని చెప్పారు. బతుకమ్మ కుంటలో ఉన్న అన్ని లిటిగేషన్లను పరిష్కరించిన హైడ్రా అనే సంస్థ కుంట పునరుద్ధరణ పనులను చేపట్టిందన్నారు. ప్రభుత్వం కూడా కుంట అభివృద్ధికి రూ. 9 కోట్లను విడుదల చేసిందని, పనులు కూడా మొదలయ్యాయని పేర్కొన్నారు. ఒక మంచి పార్క్ గా, అలాగే కుంటను పునరుద్ధరించడం పట్ల అంబర్ పేట ప్రజలంతా ప్రభుత్వాన్ని అభినందిస్తున్నారని వెల్లడించారు. త్వరలోనే పనులు పూర్తవుతాయని ఆశిస్తున్నట్టు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# ప్రజల్లో మీడియా పట్ల విశ్వాసం సన్నగిల్లు తుంది

- పనిచేసే ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ ఇవ్వాలి
- ఇక ముందు అక్రిడేషన్ల పొడిగింపు ఉండదు
- తమ సంస్థ ఏ రాజకీయ పార్టీకి అనుబంధం కాదు
- టీయూడబ్ల్యూజే యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ



**శేరిలింగంపల్లి, మే 3 (నిఘా న్యూస్):** రాష్ట్రంలోనే అతి పెద్ద జర్నలిస్టుల సంఘంగా టీయూడబ్ల్యూజే నిరంతరం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(టీయూడబ్ల్యూజే-ఐజేయు) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ స్పష్టం చేశారు. జర్నలిస్టుల పక్షపాతిగా నిలబడి,వారి సంక్షేమం కోసం నిస్వార్థంగా పోరాడే శక్తి కేవలం తమ సంఘానికే ఉందని, గత 65 యేండ్ల నుండి జర్నలిస్టులకు మేలు చేస్తుండడం వల్లే ఈ సంఘాన్ని విశ్వసిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా టీయూడబ్ల్యూజే-ఐజేయు మొదటి కార్యవర్గ సమావేశం అధ్యక్షుడు ఎండి సలీమ్ పాషా అధ్యక్షతన ఎల్ బీ నగర్ లో శనివారం జరిగింది. రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డితో కలిసి విరహత్ అలీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విరహత్ అలీ మాట్లాడుతూ రాష్ట్రంలోనే రంగారెడ్డి జిల్లాలో యూనియన్ బలోపేతంగా ఉందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో జర్నలిస్టులు పొందుతున్న సౌకర్యాలన్నీ ఉమ్మడి రాష్ట్రంలో తమ సంఘం సాధించినవేనని, గత పదేళ్ల కాలంలో జర్నలిస్టులకు ఆశించిన ప్రయోజనాలేమి లేవని విరాహత్ విచారం వ్యక్తం చేశారు. నాటి నుండి నేటి వరకు తమ సంఘం ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా పని చేయలేదని, ఏ ప్రభుత్వానికి వత్తాసు పలకలేదని, జర్నలిస్టుల సంక్షేమమే ఏకైక లక్ష్యంగా గల్లీ నుండి ఢిల్లీ వరకు పోరాడుతుందన్నారు. నేడు ప్రజల్లో మీడియా పట్ల విశ్వాసం సన్నగిల్లి పోవడానికి కారణాలను విశ్లేషించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దీనిపై తమ సంఘం ప్రత్యేక దృష్టి సారించినట్లు విరాహత్ స్పష్టం చేశారు. పవిత్రమైన జర్నలిజం వృత్తిని అపవిత్రం చేసే శక్తులకు తగిన గుణపాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు. అక్రిడేషన్ కార్డులు మరోసారి పొడిగింపు ఉండదని, జూన్ నెలలో ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు.కోర్టు కేసుల వల్ల కొంత సమయం పట్టిందని కమిటీ వేసి ప్రభుత్వానికి రిపోర్టు ఇచ్చినట్లు త్వరలో జిల్లా, రాష్ట్ర స్థాయి అక్రిడేషన్ కమిటీ లు వేయనున్నట్లు విరహత్ అలీ పేర్కొన్నారు. యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ విలువలతో కూడిన జర్నలిజాన్ని తమ సంఘం ప్రోత్సహిస్తుందని చెప్పారు. తమ సంఘానికి ఉన్న సుదీర్ఘ పోరాటాల చరిత్ర, హక్కుల సాధనతోనే రాష్ట్రంలో వేలాది జర్నలిస్టుల విశ్వాసాన్ని, అదరాభిమానాల్ని చూరగొంటున్నట్లు ఆయన తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం త్వరలో జిల్లా ఇంచార్జ్ మంత్రి,అధికార,ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు.జిల్లా అధ్యక్షులు ఎండి సలీమ్ పాషా మాట్లాడుతూ జిల్లాలో గత పదేళ్లుగా ఐదు లక్షల ప్రత్యేక భీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో జర్నలిస్టులకు హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సమస్యల పరిష్కారానికి దశల వారిగా ఉద్యమిస్తాం అన్నారు.

ఈ సందర్భంగా విరహత్ అలీ చేతులమీదుగా ఐదు లక్షల భీమా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మేకల సత్యనారాయణ మాట్లాడుతూ త్వరలో ఎల్‌బి నగర్‌లో జర్నలిస్టులకు మాస్టర్ హెల్త్ చెకప్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు.ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు.ఈ సమావేశంలో ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు శ్రీశైలం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాధ కిషన్, మాజీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, భాస్కర్, దుపమ్ ప్రసాద్,శశి పాల్,మధు కుమార్,షకీల్, ప్రణయ్ ముదిరాజ్, సత్యనారాయణ, నరసింహా రావు, సురేందర్,సుభాష్ రెడ్డి,శేఖర్, ఆంజనేయులు,కృష్ణ,కరుణాకర్, పాండు యాదవ్, దర్శనం జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# చెవిరెడ్డి అవినీతిని ఆధారాలతో నిరూపిస్తాం



- ఉపాధి హామీ పథకం పై నిందలు వేయడం సరికాదు
- పాకాల జడ్పీటిసి నంగా పద్మజా రెడ్డి
- వైస్ ఎంపీపీ చిటిపిరాళ్ల చెన్నకేశవ రెడ్డి

**చంద్రగిరి, మే 3(నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మీడియా సమావేశం కూటమి నాయకులు శనివారం నిర్వహించారు.కూటమి ప్రభుత్వ పాలనలో జరుగుతున్న మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకంలో అవినీతి జరిగిందని ప్రచారం చేయడం సబబు కాదని పేర్కొన్నారు. వీటిపై పాకాల జడ్పీటిసి నంగా పద్మజా రెడ్డి,వైస్ ఎంపీపీ చిటిపిరాళ్ల చెన్నకేశవ రెడ్డిలు తీవ్రంగా ఖండించారు. సదరు ఆరోపణలు అన్ని అవాస్తవాలు అని గత ప్రభుత్వ హయాంలోని పథకంలో తీవ్ర అవినీతి చోటు చేసుకున్నదని త్వరలోనే ఆధారాలతో నిరూపిస్తామని పేర్కొన్నారు.దీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని పాకాల టిడిపి నాయకులు,మహిళా నాయకురాలు ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు బోయపాటి నాగరాజు నాయుడు, టిడిపి పాకాల పట్టణ అధ్యక్షుడు డి.మోహన్ చౌదరి, ఏఎంసీ ఛైర్మన్ సుధాకరయ్య,కార్యదర్శి పల్గుణ,మాజీ పాకాల ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ ఛైర్మన్ కనకరాజు,చంద్రగిరి నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు సావిత్రి, మోహన్, ఈశ్వర్ చౌదరి, అనంతనేని బాలాజీ నాయుడు,మోహన్ కృష్ణ, రెడ్డి ప్రసాద్, భరత్ చౌదరి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కొన్ని పార్టీలు.. ఫ్లైఓవర్ నిర్మాణాన్ని ఆపే ప్రయత్నం చేశాయి

- ఆ స్థలంలో ఏదో కట్టడం ఉందని సాకుగా చూపి భయపెట్టే ప్రయత్నం చేశారు
- రేపు కేంద్ర మంత్రి చే అంబర్పేట ఫ్లై ఓవర్ ప్రారంభం
- తెలంగాణ బిజెపి అధ్యక్షులు కిషన్ రెడ్డి



**అంబర్‌పేట, మే 3(నిఘా న్యూస్):** అంబర్ పేట ఫ్లైఓవర్ నిర్మాణ పనులు త్వరితగతిన జరుగకుండా కొన్ని రాజకీయ పార్టీలు కుట్ర చేస్తూ పనిగట్టుకుని పనులను ఆపే ప్రయత్నం చేశాయని కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి అన్నారు. అక్కడ మరేదో కట్టడం ఉందని బూచీగా సాకుగా చూపి భయపెట్టే ప్రయత్నం చేశారన్నారు. ఫ్లైఓవర్ పనులు పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉన్న సర్వీస్ రోడ్ల నిర్మాణ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఆర్ అండ్‌బి అధికారులపై కేంద్రమంత్రి మండి పడ్డారు. సుధీర్ఘకాలం కొనసాగిన ఈ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవ నేపథ్యంలో ఆర్‌అండ్‌బి, నేషనల్ హైవే అథారిటీ అధికారులు, జీహెచ్‌ఎంసీ, వాటర్‌ఎవర్క్స్, పోలీసు అధికారులతో కలిసి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి శనివారం ఫ్లైఓవర్ ను సందర్శించి రెండు కిలోమీటర్ల దూరం కాలినడకగా ప్రయాణించి అసంపూర్తిగా ఉన్న పనులను పరిశీలించారు. ఫ్లైఓవర్ కింద ఉన్న చెత్తాచెదారం, మట్టికుప్పలు తొలగించకపోవడం, ప్రహారీగోడ నిర్మాణ పనులు పూర్తి చేయక పోవడంపై అధికారుల తీరును ఆయన తప్పు పట్టారు. చాలా కాలంగా అసంపూర్తిగా ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. అనంతరం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ అంబర్‌పేట ఫ్లైఓవర్ నిర్మాణం పనులు ఓ కొలిక్కి వచ్చాయన్నారు. సుమారు రూ.330 కోట్లతో నిర్మాణం జరిగిన ఈ ఫ్లైఓవర్ ను ఈ నెల 5వ తేదీన అధికారికంగా కేంద్ర రోడ్లు, రవాణా, రహదారుల మంత్రిత్వశాఖ మంత్రి నితిన్ గడ్కరీ చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగుతందని తెలిపారు. ఆరు చోట్ల భూసేకరణ చేయకపోవడం కారణంగా ఫ్లైఓవర్ కింద నుంచి వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందిగా మారిందని చెప్పారు. ఆరు స్థలాల్లో ఒకచోట ఇంటి యజమానికి రూ.2.53 కోట్లు చెల్లించి అతని ఇంటిని కూల్చి వేయడం జరిగిందని, అతను కూడా అక్కడ ఎలాంటి కట్టడాలు లేవని చెప్పారని గుర్తు చేశారు. కానీ ఆ స్థలంలో మరేదో కట్టడం ఉందని కొన్ని రాజకీయ పార్టీలు బూచీగా చూపి ఫ్లైఓవర్ నిర్మాణాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు దీపక్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు డాక్టర్ గౌతమ్ రావు, కార్పొరేటర్లు అమృత, కన్నె ఉమా యాదవ్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాకాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

- కార్మిక చట్టాల పై అవగాహన కలిగి ఉండాలి
- జూనియర్ సివిల్ కోర్టు జడ్జి పి.పూర్ణిమ దేవి




**చంద్రగిరి, మే 3(నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాల సచివాలయం వద్ద న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమం పాకాల జూనియర్ సివిల్ కోర్టు జడ్జి పి.పూర్ణిమదేవి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి పాకాల సర్పంచ్ కస్తూరి విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా పాకాల జూనియర్ సివిల్ కోర్టు జడ్జి పి.పూర్ణిమ దేవి మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాల మేరకు మే డే సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమం నిర్వహించామని పేర్కొన్నారు.కార్మిక చట్టాల గురించి తెలియజేసారు.ప్రతి కార్మికుడు కార్మిక చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. దుకాణాలల్లో, సంస్థల్లో కర్మాగారాల్లో బాలలతో పని చేయించరాదని స్పష్టం చేశారు. నేటి సమాజంలో అక్కడక్కడా బాల కార్మిక వ్యవస్థ కొనసాగుతుందని ఇది చాలా దురదృష్టమైన సంఘటన అని సమాజం సమష్టిగా నిరోధించాలని సూచించారు. దుకాణాలు, సంస్థల్లో కాని పనిచేసే కార్మికులకు పురుషులతో సమానంగా మహిళలకు కూడా వేతనాలు చెల్లించాలన్నారు.అదేవిధంగా పనిచేసే వారికి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు.ప్రతి కార్మికులు తమ వివరాలను ఈ-శ్రామ్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని,దీని ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందడానికి సులభ తరం అవుతుందని సూచించారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గురుస్వామి నాయుడు, గౌరీ శంకర్ రాజు, సలీం, చంద్రమోహన్, ప్రవీణ్ ప్రకాష్, డిప్యూటీ తాసిల్దార్ కళ్యాణ్, పాకాల పంచాయతీ సెక్రటరీ లావణ్య, ఎ.ఎస్.ఐ వెంకటరత్నం, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## కొంగర అప్పయ్య సేవలు మరవలేనివి

**బోనకల్, మే 3(నిఘా న్యూస్):** సిపిఐ సీనియర్ నాయకులు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు, మాజీ సర్పంచ్ కొంగర అప్పయ్య సేవలు మరువలేనివని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు కొనియాడారు. మండలంలోని బ్రాహ్మణపల్లిలో కొంగర అప్పయ్య 26వర్ధంతిని శనివారం నిర్వహించారు. ముందుగా పార్టీ పతాకాన్ని తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు పారువల్లి రాఘవులు ఆవిష్కరించి స్మారక స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ 1969లో తుఫానుతో బ్రాహ్మణపల్లి గ్రామం పూర్తిగా మునిగి పోయిందని, తిరిగి మరల గ్రామానికి నిర్మించడంలో ఆయన కృషి ఎనలేనిదని అన్నారు. బ్రాహ్మణవల్లి, రావల్లి గ్రామాల్లో కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేయడం కోసం అహర్నిశలు కృషి చేశారని అన్నారు.ప్రజా సమస్యల పరిష్కారంలో జైలు జీవితం గడిపారని అన్నారు.నల్లమల గిరిప్రసాద్, వాసిరెడ్డి వెంకటవతి, రావెళ్ల జానకీ రామయ్య, తమ్మారవు గోవిందు, నల్లమల సత్యంల అడుగుజాడల్లో బ్రాహ్మణపల్లిని సుదీర్ఘకాలం కమ్యూనిస్టు పాలన అందించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, మాజీ ఎంపిటిసి కొంగర రామారావు,కొంగర కృష్ణయ్య, ఏలూరి రమేష్, వంగాల హన్మంతరావు, సహయ కార్యదర్శి చావా గోపాలకృష్ణ,మందడపు కృష్ణయ్య, మందడపు వెంకటేశ్వరరావు, టీఆర్ఎస్ నాయకులు నర్వోత్తమరెడ్డి, కాంగ్రెస్ నాయకులు వంగాల రామారావు, టిడిపి కొంగర జగన్, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ఆర్థిక సాయం అప్పయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు కొంగర రామారావు, కొంగర కృష్ణయ్య, బ్రాహ్మణవల్లిలోని జడ్పిహెచ్ఎస్ ప్రాథమికోన్నత పాఠశాల, ఇంటర్మీడియట్లలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేశారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నామ విస్తృత పర్యటన

- మాజీ మంత్రి వనమా, మాజీ ఎమ్మెల్యేలు తాటి, మెచ్చాలతో కలసి పలు కార్యక్రమాలకు హాజరు



**పాల్వంచ, మే 3(నిఘా న్యూస్):** బీఆర్ఎస్ మాజీ లోక్‌సభా పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విస్తృతగా పర్యటించారు.ఈ పర్యటనలో భాగంగా మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు,మాజీ ఎమ్మెల్యేలు తాటి వెంకటేశ్వరరావు, మెచ్చా నాగేశ్వరరావులతో కలసి పలు కార్యక్రమాలకు ఆయన హాజరయ్యారు. అనంతరం అశ్వారావుపేట నియోజకవర్గం అన్నపురెడ్డి పల్లి మండలంలో స్థానిక మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు,తాటి వెంకటేశ్వరరావు లతో కలసి మాజీ ఎంపీ నామ నాగేశ్వరరరావు పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభ అనంతరం జరిగిన ఈ పర్యటన బీఆర్ఎస్ కార్యకర్తల్లో నూతనోత్సాహం నింపింది. ఈ కార్యక్రమాల్లో ఈ కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు కిలారు నాగేశ్వరరావు,మంతపురి రాజు గౌడ్, మల్లెల శ్రీరామ్ మూర్తి, కొట్టే వెంకటేశ్వర్లు, తాళ్లూరి జీవన్ కుమార్, మాజీ జడ్పీటీసీ సున్నం నాగమణి, వగ్గేల పూజ, మోరంపూడి అప్పారావు, భారత రాంబాబు, సురా వెంకటేశ్వరరావు, రాఘవులు, కొత్తూరు వెంకటేశ్వరరావు,మార్గం గురవయ్య, కాంపల్లి కనకేష్, చందు నాయక్, వీరు నాయక్, సింధు తపస్వి, బట్టు మంజుల, జూపల్లి దుర్గాప్రసాద్, ముత్యాల ప్రవీణ్, శేఖర్, రమేష్, రమణ, తెలంగాణ సురేష్, భూక్యా వీరు నాయక్, ఆనంద్, రామకృష్ణ, ఇక్బాల్, మున్నీర్, రజాక్, సురేష్, లోహిత్ సాయి, అఖిల్ మహర్షి, మురళి శేఖర్, భూపతి శ్రీను, నర్సారెడ్డి, కృష్ణ, మోహన్ రావు, ప్రసాద్, చెన్నారెడ్డి, బాబురావు, బడికల్ శ్రవణ్, గోపాల్, వెంకటేష్, వేణు, చల్లా రాంబాబు, యాకూబ్, బాదుషా, శివ, పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి బ్రాండ్ అంబాసిడర్ చెవిరెడ్డి

- ఆయన అవినీతిని సాక్ష్యాధారాలతో నిరూపిస్తాం
- నిరాధారమైన ఆరోపణలు మానుకోవాలని చెవిరెడ్డికి హితవు



**చంద్రగిరి, మే 3(నిఘా న్యూస్):** అవినీతి చక్రవర్తయిన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఉపాధిలో అవినీతి జరిగిందంటూ అసత్య ప్రచారాన్ని విని జనాలు నవ్వుకుంటున్నారని, అసత్య ప్రచారలోని మానుకోవాలని చంద్రగిరి తెలుగు తమ్ముళ్లు మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో జరిగిన ఉపాధి హామీ పనులలో భారీ ఎత్తున అవినీతి జరిగిందంటూ చెవిరెడ్డి తన కరపత్రం బులుగు మీడియా ద్వారా దుష్ప్రచారం చేయటాన్ని ఖండిస్తూ చంద్రగిరి మండల పార్టీ కార్యాలయంలో శనివారం మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు పల్లి నేని సుబ్రమణ్యం నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెల నుంచే చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పైన ఆయన కుటుంబం పైన ఎలాంటి ఆధారాలు లేకుండా గ్లోబల్ ప్రచారానికి చెవిరెడ్డి ఒడిగట్టాడని ఆగ్రహం వ్యక్తంచేశారు. చెవిరెడ్డి పది సంవత్సరాలు చంద్రగిరికి ఎమ్మెల్యేగా ఉండినారని ఆ సమయంలో అవినీతిపైన ఎందుకు నోరు విప్పలేదని ప్రశ్నించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఎవరు అనుభవించ లేనని పదవులను చెవిరెడ్డి అనుభవించి అవినీతి సామ్రాజ్యాదీసుడుగా పేరుగాంచారని ఎద్దేవ చేశారు. చెవిరెడ్డి తన అక్రమ సంపాదనతో ఏ ప్రజా ప్రతినిధి ఇవ్వలేనన్నీ తాయిలాల ను ఇచ్చి ప్రజలను మోసగించారని అన్నారు. చెవిరెడ్డి హయాంలో తుడా నిధులలో జరిగిన అక్రమాలు అందరికీ తెలిసిందే అన్నారు. సాండ్,ల్యాండ్, సహజ వనరులు దోపిడీకి తనవే పేటెంట్ హక్కులు అన్న చందాన ఎమ్మెల్యే ముసుగులో దోచుకున్నది చెవిరెడ్డి అనబడే నీవు కాదా అంటూ విమర్శించారు. చెవిరెడ్డి అనబడే అవినీతి బ్రాండ్ అంబాసిడర్ అనబడే నీ ఆధ్వర్యంలో పచ్చని అడవులు కూడా బలి అయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి సభ్యులు వీరంగారి రమేష్ రెడ్డి మాట్లాడుతూ చంద్రగిరిని 10 సంవత్సరాలు అన్ని విధాలుగా దోచుకున్నది చాలక అభివృద్ధి పనులు చేస్తున్న ఎమ్మెల్యే పులివర్తి నానిని విమర్శించటం ఏమిటన్నారు. చెవిరెడ్డికి చేతనైతే నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు సూచనలు సలహాలు ఇవ్వాలే గాని లేనిపోని నిరాధార పసలేని ఆరోపణలు చేయటం సరికాదన్నారు. ఎన్నో రోజులుగా చంద్రగిరి వాసులు కలగంటున్నా గోవింద ధామాన్ని ఏర్పాటుకు శ్రీకారం చుట్టటం, మురుగు నీటి కాలువలు నిర్మాణాలు చేస్తుండటం, ఎంపీడీవో కార్యాలయ నిర్మాణానికి పూనుకోవటం వంటి అభివృద్ధి పనులను చూసి తాను ఎక్కడ మరుగున పడిపోతానోనని అభద్రతా భావానికి గురై చెవిరెడ్డి తప్పుడు ప్రచారాలకు దిగటం సహించరాని చర్య అన్నారు. చెవిరెడ్డి పది సంవత్సరాలుగా చేయలేని అభివృద్ధిని కేవలం 10 నెలలలో ఎమ్మెల్యే పులివర్తి నాని చేస్తుండటాన్ని అభినందించాల్సింది పోయి తప్పుడు ఆరోపణలకు దిగటం ఏమిటంటూ రమేష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రగిరి నియోజకవర్గ ప్రజల ముందు చెవిరెడ్డి కుప్పిగతులు పనికి రావని నాని ఎమ్మెల్యేగా గెలిపించి చెప్పారని గుర్తు చేశారు. దేశంలోనే నీ కన్నా మించిన అవినీతి పరుడు లేడని సాక్షాధారాలతో సహా నిరూపిస్తామని ఆయన చెవిరెడ్డికి సవాల్ విసిరారు. జిల్లా గ్రంథాలయ మాజీ అధ్యక్షుడు శివకోటి రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలోని క్షేత్ర సహాయకులు అవినీతి పాల్పడ్డారని ఆరోపించడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. చెవిరెడ్డి కుటుంబ సభ్యుల కన్నా అవినీతిపరులు ఎవరైనా ఉన్నారా అని చంద్రగిరి నియోజకవర్గంలోని ఏ చిన్న బిడ్డను అడిగిన లేరని టక్కున సమాధానం చెప్తారు అన్నారు. కాలనీల పేర కోట్ల రూపాయలను సంపాదించిన చెవిరెడ్డి ఎమ్మెల్యే నానిని మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయన్నారు. వేలాది ట్రిప్పులను స్వర్ణముఖి నది నుంచి తరలించి పలువురి చావుకు కారకులైన చెవిరెడ్డి చంద్రగిరి నియోజకవర్గంలో ఏదో జరుగుతుందని మాట్లాడటం వింతగా ఉందన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో జరిగేది అభివృద్ధి సంక్షేమం అని గమనించాలన్నారు. తుడా నిధులను నిలువున దోపిడీ చేసిన అవినీతి చక్రవర్తి చెవిరెడ్డికి ఉపాధి గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు అత్తూరు తులసీశ్వర్ రెడ్డి, ప్రవీణ్,రెడ్డి వీధి సునీల్, టిడిపి నాయకులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.



## వడ్ల కొనుగోలు కేంద్రాలలో నిర్లక్ష్యం తగదు

### తూప్రాన్ ఆర్డిఓ జయచంద్ర రెడ్డి

**మనోహరాబాద్, మే 3 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మండల పరిధి రాజస్వ మండల అధికారి యావపూర్ గ్రామంలోని ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం వారు తెలియజేస్తూ తూప్రాన్ సెంటర్ ఇంచార్జ్ నకు ప్రతి రోజూ 500 క్వింటాల్ చొప్పున వడ్లు కొనుగోలు చేయాలనీ సూచించారు. ముఖ్యంగా ప్రతి సెంటర్ లో ప్రతి రోజు 500 క్వింటల్స్ చొప్పున కాంటా పెట్టాలని అదే లక్ష్యంతో వడ్ల కొనుగోలు ఏర్పాటు చేసిన సెంటర్ ఇంచార్జ్ లు పూర్తి చేయాలనీ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వెను వెంటనే, ట్రాక్టర్ లలో రైస్ మిల్స్ కు తరలించలని వడ్ల కొనుగోలు విషయంలో జాప్యం చేయరాదని ఆదేశించారు. ఇందులో ఎమ్మార్వో విజయలక్ష్మి, డిప్యూటీ ఎమ్మార్వో ప్రభుదాస్, ఆర్ఐ. ప్రేమ్ కుమార్, తదితరులు ఉన్నారు.



నల్లకుంట డివిజన్ బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షుడు యాదగిరి ఆధ్వర్యంలో, స్వాతంత్రం సిద్ధించిన తర్వాత మొదటి సారిగా కులగణన చేపట్టిన నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలుపుతూ పాలాభిషేకాన్ని నిర్వహించారు. శనివారం రాత్రి తిలక్ నగర్ కమ్యూనిటీ హాల్ జరిగిన ఈ కార్యక్రమంలో నల్లకుంట కార్పొరేటర్ అమృత, ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్, మాజీ మంత్రి కృష్ణ యాదవ్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ శ్యామ్ రాజు ఓబిసి జిల్లా అధ్యక్షుడు వినోద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి అచ్చిని రమేష్, డివిజన్ అధ్యక్షుడు ప్రశాంత్ జోషి, అన్ని కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

– నల్లకుంట, మే 3(నిఘా న్యూస్):

## మే 9న.. దుర్గమ్మ అరేలి మైసమ్మ జాతర



**నిజాంపేట్, మే 3(నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ గ్రామ శివారులో భవాని మాత, దుర్గమ్మ అరేలి మైసమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని గ్రామ ఆలయ కమిటీ తీర్మానించింది. మే తొమ్మిదవ తేదీ శుక్రవారం అరెల్లి మైసమ్మకు ఉదయం హెూమం సాయంత్రం బోనాలు, శనివారం దుర్గమ్మ తల్లికి ఉదయం హెూమం సాయంత్రం బోనాలు, ఆదివారం దుర్గమ్మ తల్లికి బండ్ల ఊరేగింపు, సోమవారం కోళ్ల గోర్ల రాత్రి రథోత్సవ కార్యక్రమం 3వ తేదీన మంగళవారం కుస్తీ పోటీల కార్యక్రమం నిర్వహించ బడుతుంది. గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఊరి పొలిమేరలో ఉన్నటువంటి దుర్గ భవాని మాత జాతర ఘనంగా నిర్వహించాలి. అలాగే చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వస్తారు గనుక నీళ్ల పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా తాగు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామ పెద్దలు నిర్ణయించారు.

## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

### మల్లాపూర్ ఎస్వి నగర్‌లో ఘటన



**మల్లాపూర్, మే 3 (నిఘా న్యూస్):** ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి మల్లాపూర్ డివిజన్ ఎస్వి నగర్ స్ట్రీట్ నెంబర్ -1 లో నివాసం ఉండే కోటేశ్వరరావు అలియాస్ కొటేశ్ ఇంట్లోని ఎలక్ట్రికల్ పరికరాలు ఫర్నిచర్ వస్తువులు దగ్ధమయ్యాయి. తెలుసుకున్న మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ నాయకుడు నెమలి అనిల్ కుమార్ ఘటన స్థలానికి చేరుకుని కొటేశ్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. షార్ట్ సర్క్యూట్తో ఇల్లు పూర్తిగా దగ్ధమైంది.

## బూరుగు లక్ష్మమ్మ కి నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్యే

**రామన్నపేట, మే 3(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని బూరుగు వెంకటేష్ తల్లి బూరుగు లక్ష్మమ్మ మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పట్టణ కేంద్రంలోని లక్ష్మమ్మ ఇంటికి వెళ్లి లక్ష్మమ్మ మృతదేహానికి నివాళులర్పించి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, వేమవరం సుధీర్ బాబు, గొరిగే నరసింహ, ఎండి ఆమీర్ జిల్లా నాయకులు కన్నబోయిన బలరాం, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, నాయకులు లవణం రాము, రామిని లక్ష్మణ్, బొడ్డు అల్లయ్య ,ఎండి అజాజ్, పులిపలుపుల వీరస్వామి, బొడ్డుపల్లి రాజు, గుండాల రాంబాబు, ఎండి మోసబ్, ఎండి అంజాద్, కుక్కు సాయి, నాలిక శీను, కొమ్ము మచ్చగిరి, ఆముద శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## వ్యాక్సిన్ తోనే.. చిన్నారులకు సంపూర్ణమైన ఆరోగ్యం

### డాక్టర్ బుస్రా ఫాతిమా



**వికారాబాద్, మే 3 (నిఘా న్యూస్):** చిన్నారులకు సమయానుసారంగా వ్యాధి నిరోధక టీకాలు ఇస్తేనే చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని డాక్టర్ బుస్రా ఫాతిమా స్పష్టం చేశారు. చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి అని సూచించారు. కొడంగల్ నియోజకవర్గం లోని అంగడి రాయచూర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చిన్ననందిగామా గ్రామం ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలోని చిట్లపల్లి గ్రామంలో ఇమ్యునైజేషన్ కార్యక్రమంను పురస్కరించుకొని ఆరోగ్య కార్యకర్త అనురాధ. చిన్నారులకు వ్యాధి నిరోధక టీకా ఇచ్చు కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ బుస్రా ఫాతిమా పర్యవేక్షణలో భాగంగా ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ, జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రజలు అనారోగ్య లక్షణాలతో ఆరోగ్య కేంద్రానికి సందర్శించిన వారికి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని వెల్లడించారు. చిన్నారులకు డాక్టర్లు సూచించిన ప్రకారం క్రమం తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలు ఇప్పిస్తే చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని చిన్నారుల తల్లిదండ్రులకు పూర్తి భరోసా కల్పించారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ఆరోగ్య నియమావళిని అనుసరించి అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. పోషక విలువల ఆహారం ప్రాముఖ్యతను వివరించడం జరిగిందని పేర్కొన్నారు. పోషక విలువలు కలిగిన ఆహారం భుజించడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించడం జరిగిందన్నారు. ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలలో వ్యాధి నిరోధక టీకాలు ఇచ్చు కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు శ్యామలమ్మ, సత్యమ్మ, తదితర ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఆలయాన్ని ధ్వంసం చేశాడని..

## నడిరోడ్డుపై హింసిస్తూ ఊరేగించిన మతవాదులు

- అజయ్ కుమార్‌ను కొట్టిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- సీపీ ని కోరిన బేడ బుడగ జంగం సంఘ నాయకులు



**ముస్తాబాద్, మే 3 (నిఘా న్యూస్):** చేర్యాల మండలం వేచిరేని గ్రామంలో గత మంగళవారం బేడ బుడగ జంగాలకు చెందిన యువకున్ని బిజెపి,విశ్వ హిందూ పరిషత్. ఆర్ఎస్ఎస్ కు చెందిన కొందరు దారుణంగా కొట్టారని బేడ బుడగ జంగాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా మత్సవాలు మండల కేంద్రానికి చెందిన బేడ బుడగ జంగం సంఘం సభ్యులు పాల్గొన్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం వేచిరేని గ్రామంలో ఉన్న ఆంజనేయ స్వామి గుడిని ద్వసం చేశాడని అజయ్ కుమార్ బట్టలు ఊడదీసి చేతులు కట్టేసి నడిరోడ్డు పైన దారుణంగా కొట్టుకుంటూ ఊరేగించారు. తప్పు చేసినట్టయితే పోలీస్ స్టేషన్లో కేసు పెట్టాలి గాని చట్టం చేతిలోకి తీసుకొని ఇంత దారుణానికి దిగిన విశ్వహిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్ వాళ్ళపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దళిత నాయకులు డిమాండ్ చేశారు. దాదాపు 25 మంది అజయ్ కుమార్ ను చితక కొట్టారని పదిమంది పైన కేసు కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ చెప్పడం జరిగిందన్నారు. అయితే మిగతా 15 మంది పైన కూడా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ పెట్టాలని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. పూర్తిగా 25 మంది పైన కేసు పెట్టకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేస్తామని డిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగం. జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు. రాష్ట్ర కోశాధికారి డొక్కా రాజేష్. చెన్నూరి రవి. వాన రాసి శేఖర్. పర్వతం తిరుపతి. సిరిపాటి శ్రీనాథ్. పర్వతం రాములు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన



**నిజాంపేట్, మే 3 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా రాంరెడ్డిపేట్ కొత్తపల్లి దమరచెరువు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైనటువంటి వారినీ గుర్తించి ఫీల్డ్ వెరిఫికేషన్ అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. 50 వేల రూపాయలు రుణం పొందిన వారికి వంద శాతం సబ్సిడీ అందజేస్తామనీ యాభై వేల నుంచి లక్ష లక్ష వరకు రుణం పొందిన వారికి 90 శాతం సబ్సిడీ లక్ష నుంచి వరకు రుణం పొందిన వారికి 80శాతం సబ్సిడీ రెండు లక్షల నుంచి నాలుగు లక్షల వరకు రుణం పొందిన వారికి 70శాతం సబ్సిడీ 30 శాతం బ్యాంకు రుణం అందించడం జరుగుతుంది. బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ సూచించారు ఈ కార్యక్రమంలో సెక్రెటరీ విఠల్ రమేష్ పొమ్య నాయక్ దత్తు జూనియర్ అసిస్టెంట్ జాజు బాయి తదితరులు పాల్గొన్నారు.

## దళిత యువకుడి పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### మతిస్థిమితం లేని యువకుడిపై దాడి అమానుషం
### నిందితులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి
### ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్



**వరంగల్, మే 3 (నిఘా న్యూస్):** మతిస్థిమితం లేని దళిత యువకుడిపై దాడి చేసిన దుండగులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని గూనిపర్తిలో ఆయన మాట్లాడుతూ ఇటీవల సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం వేచరేని గ్రామంలో బేడ బుడగ జంగానికి చెందిన మతిస్థిమితం లేని యువకుడు అజయ్ కుమార్ ఆంజనేయ స్వామి గుడిలోకి ప్రవేశించాడనే కారణంతో కొందరు వ్యక్తులు సభ్య సమాజం తలదించుకునేలా కాళ్లు చేతులు కట్టివేసి బట్టలూడదీసి నగ్నంగా ఊరేగింపు చేస్తూ దాడి చేయడం అమానుషమని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలోనూ దళితులపై దాడులు నిత్యకృతంగా జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిందితులను కఠినంగా శిక్షించాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాల నాయకులు మోరే ఐలయ్య,మోరే సుభాష్, ముత్యాల వెంకటేష్, గిన్నారపు బాబు,మోర్ జయ, మోరే సౌందర్య, మోరే శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం స్వాధీనం



**నారాయణపేట, మే 3 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా నర్వ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎరుకలి వెంకటేష్, రాజు అనే వ్యక్తులు అర్ధరాత్రి అక్రమంగా టాటా ఏసీ ఆటోలో 10 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ తీసుకు వెళ్తున్న సమయంలో కల్వాల్ గ్రామ శివారులో టాస్క్ ఫోర్స్, నర్వ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై కుర్మయ్య తెలిపారు. నర్వ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా పిడిఎస్ రైస్ ను నిల్వ ఉంచిన రవాణా చేసిన ఎవరికైనా అమ్మిన చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

## దరఖాస్తుదారులు తక్షణమే పత్రాలను సమర్పించాలి

### మనోహరాబాద్ ఎంపీడీవో శేషాద్రి



**మనోహరాబాద్, మే 3 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల పరిధి రాజీవ్ యువ వికాసం క్రింద ఆన్లైన్ లో 17 గ్రామాల నుండి 673 మంది నమోదు చేసుకోవడం జరిగింది. ఇందులో బాగంగా నమోదు చేసుకున్న 673 దరఖాస్తుదారులకు గాను 472 మంది మాత్రమే ఎంపిడివో కార్యాలయంలో హార్డ్ కాపీ సమర్పించడం జరిగింది. మిగతా 201 మంది వారి సంబంధిత పత్రములను ఇవ్వలేదు. వారి వివరాలు గ్రామల వారిగా చూపనైనది. ముఖ్యంగా చెట్లగౌరారం 7, కాళ్ళకల్ - 38, కోనాయపల్లి 17, కొండాపూర్ 4, కూచారం 12, లింగారెడ్డిపేట 2, మనోహరాబాద్, దండుపల్లి 40, ముప్పిరెడ్డిపల్లి 4, పాలాట 6, పరికిబండ 31, పోతారం 7, రామాయపల్లి 6, రంగాయపల్లి 18, వెంకటాపూర్ అగ్రహారం 2, పేర్కొన్న గ్రామాల లబ్దిదారులు వెంటనే మనోహరాబాద్ ఎంపిడిఓ కార్యాలయంలో హార్డ్ కాపీలు వాటికి సంబంధించిన ఆదాయ, కులము, బ్యాంకు అకౌంట్ జిరాక్స్ ఫోటో తదితర వివరాలను సమర్పించినచో మండలంలోని బ్యాంకులకు పంపించి వెరిఫికేషన్ చేయుటకు వీలగునని మండల అధికారులు ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

## నేడు వడ్డేరుల ఛలో ఆలేరు

### వడ్డె ఓబన్న విగ్రహావిష్కరణ మహోత్సవం
### వేలాదిగా వడ్డెరలు తరలి విజయవంతం చేద్దాం
### వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎత్తరి మారయ్య పిలుపు



**కుత్బుల్లాపూర్, మే 3 (నిఘా న్యూస్):** తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న పోరాట స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, భావితరాలకు వడ్డే ఓబన్న జీవిత చరిత్ర స్ఫూర్తిదాయకమని వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎత్తరి మారయ్య అన్నారు. హలో వడ్డెరా ఛలో ఆలేరు పేరుతో ఆదివారం మే4న యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులోని ప్రభుత్వ పాఠశాల వద్ద ఉదయం 10 గంటలకు ఓబన్న విగ్రహావిష్కరణ మహోత్సవాన్ని తెలంగాణ రాష్ట్ర వడ్డెర నాయకులు జిల్లా నాయకులు కుల బాంధవులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎత్తరి మారయ్య పిలుపునిచ్చారు. వడ్డే ఓబన్న జనవరి 11న రేనాటి ప్రాంతంలో జన్మించిన ఓబన్న సంచార జాతి వడ్డెర కులానికి చెందిన వారని, బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ ఆధీనంలో ఉన్న సమయంలో, రేనాటి పాలేగాళ్లకు కుంఫనీ(కంపెనీ)కి తవర్జీ విషయంలో ప్రారంభమైన ఘర్షణలు, క్రమేపీ సాయుధ పోరాటంలో తొలితరం స్వాతంత్ర్య సమర యోధుడుగా వడ్డె ఓబన్న నిలిచారని తెలిపారు. బ్రిటీష్ పాలకుల దౌర్జన్యానికి వ్యతిరేకంగా వడ్డే ఓబన్న చేసిన పోరాట పటిమను భవిష్యత్ తరాల వారికి తెలియజేయాలని, ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి మిత్రుడు, జీవితంలోను, పోరాటంలోను, మరణంలోను స్నేహితుడి వెంట నిలిచిన వీరుడు వడ్డే ఓబన్న చరిత్రను తెలుసుకోడానికి హలో వడ్డెరా ఛలో ఆలేరు పిలుపుతో వేలాదిగా తరలి రావాలని కోరారు.

## ఈ నెల 8,9 తేదీల్లో తుడా టవర్స్ వాణిజ్య గదుల వేలం



**తిరుపతి, మే 3(నిఘా న్యూస్):** మే 8,9,తేదీల్లో ఈ-వేలం ద్వారా తుడా టవర్స్ వాణిజ్య గదుల విక్రయాన్ని క్రమపద్ధతిలో నిర్వహించాలని తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరంలోని అన్నమయ్య కూడలి వద్ద నిర్మాణంలో ఉన్న తుడా టవర్స్ ను శనివారం అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ తిరుపతిలోని అన్నమయ్య కూడలి వద్ద 3.60 ఎకరాల స్థలంలో జి13 అంతస్తులతో ప్రతిష్టాత్మకంగా తుడా టవర్స్ నిర్మిస్తున్నామని అన్నారు.ఇందులో నివాసయోగ్యమైన గదులకు ఈ-వేలం నిర్వహించి విక్రయించడం జరిగిందని తెలిపారు. తుడా టవర్స్ గ్రౌండ్ ఫ్లోర్ (10గదులు), మొదటి అంతస్తు (21 గదులు) లోని వాణిజ్య గదులను మే8,9తేదిలలో ఈ-వేలం ద్వారా విక్రయించ నున్నామని అన్నారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. వాణిజ్యపు గదులు రెండు వేలనుండి 9వేల చదరపు అడుగుల విస్తీర్ణముతో నగర వాణిజ్య సముదాయములకు అత్యంత అనువైనదిగా నిర్మించామని అన్నారు. వివరముల కోసం తుడా కార్యాలయము, తుడా టవర్స్ వెబ్ సైట్లు, www.tudatowers.in/www.tudaap.in సంప్రదించాలని తెలిపారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ కృష్ణారెడ్డి, ఈఈ. రవీంద్ర, తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి



**తిరుపతి, మే 3(నిఘా న్యూస్):** తిరుపతి పార్లమెంటరీ నియోజక వర్గానికి సంబందించి ఎంపీ డా.మద్దిల గురుమూర్తి శనివారం ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు పరిసర ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు పలు అంశాలపై తమ సమస్యలను వినిపించారు. ప్రతి సమస్యను సావదానంగా విన్న ఎంపీ గురుమూర్తి సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకునేలా సూచించారు.

## కిశోరి వికాసంతో బాలికలకు బంగారు భవిష్యత్తు

### ఐసిటిఎస్ సూపర్వైజర్ పరిమళ




**బెల్లంకొండ, మే 3 (నిఘా న్యూస్):** మహిళాభివఅద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కిశోర వికాసం వేసవి శిబిరం కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోనీ అంగన్వాడి కేంద్రాల్లో కిశోర వికాసం 2.0 కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ పరిమళ మాట్లాడుతూ యుక్త వయసు బాలికలు ఈ వేసవి ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కిషోర్ బాలికలు వేసవి ఎండల్లో బయట తిరగకుండా తమ సమయాన్ని వఅధా చేసుకోకుండా ఈ శిబిరాలలో అంగన్వాడీ కార్యకర్తలతో కలిసి చర్చా గోష్టులు, వివిధ సంస్కఅతిక కార్యక్రమాల్లో పాల్గనాలని కోరారు. కార్యక్రమాలలో అంగన్వాడి కార్యకర్తలు, కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

## జర్నలిస్టులను సన్మానించిన వాసవి మహిళా క్లబ్

**కుత్బుల్లాపూర్, మే (నిఘా న్యూస్):** నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేసే ఎలక్ట్రానిక్,ప్రింట్ మీడియా ప్రతినిధులను పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా నల్ల మల్లీస్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, నిజాంపేట్ వాసవి క్లబ్ మహిళా అధ్యక్షురాలు నల్లమల్లి సామ్రాజ్య లక్ష్మి, ప్రగతి నగర్ వాసవి సేవక్ సభ్యుల ఆధ్వర్యంలో రిపోర్టర్లను శాలువాలతో సత్కరించి మెమొంటోలను అందించి పత్రికా స్వేచ్ఛ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీడియా మిత్రులందరికి పత్రిక దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ మీడియా రంగంలో విలేకరులు చేసే కృషి ఎనలేనిదని వారు ఏ సమయంలోనైనా వార్తలు సేకరించి ప్రజలకు చేరవేస్తారన్నారు. ఒక్కొక్కసారి వారి ప్రాణాలు కూడా తెగించి వార్తలు సేకరించాల్సి వస్తుందన్నారు. ఎవరు ఏది చేసినా అది ప్రజల్లోకి చేర్చేది రిపోర్టర్ల ద్వారానే అని తెలిపారు. రిపోర్టర్లను సన్మానించడం చాలా సంతోషకరంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు నల్ల మల్లీస్ ట్రస్ట్ మహిళలు, ప్రగతి నగర్ వాసవి సేవక్ సభ్యులు పాల్గొన్నారు.



# పలమనేరులో ఈస్ట్ మెన్ ఎక్స్పోర్ట్ కంపెనీ ఏర్పాటు

- ప్రతి మహిళను పారిశ్రామిక వేత్తగా తయారు చేయడానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి
- పలమనేరు ఎమ్మెల్యే అమర్



**పలమనేరు, మే 3(నిఘా న్యూస్):** పరిశ్రమల స్థాపనతోనే ఉపాధి కల్పన జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు, శనివారం గంగవరం మండలం లోని గోల్డెన్ ఫంక్షన్ హాల్లో తమిళనాడు రాష్ట్రం తిరుపూర్ కు చెందిన ఈస్ట్ మెన్ ఎక్స్పోర్ట్ కంపెనీ ద్వారా పలమనేరులో పని చేసేందుకు పలమనేరు, గంగవరం, పెద్దపంజాణి, బైరెడ్డిపల్లి ప్రాంతాలలోని టైలరింగ్ అనుభవం ఉన్న స్వయం సంఘాల మహిళలకు ఒక రోజు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తో పాటు పలమనేరు ఎం ఎల్ ఏ ఎన్.అమరనాథ రెడ్డి,లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల స్థాపనతోనే ఉపాధి కల్పన జరుగుతుందని, ఈస్ట్ మెన్ ఎక్స్పోర్ట్ కంపెనీ ఏర్పాటు పై గతంలో వి. కోట, చిత్తూరులలో సమావేశం ఏర్పాటు చేశామని, పలమనేరులో ఈస్ట్ మెన్ ఎక్స్పోర్ట్ కంపెనీ ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించడానికి సమావేశం ఏర్పాటు చేశామన్నారు. గార్మెంట్స్ ఏర్పాటు ద్వారా పలమనేరు పరిసర ప్రాంతాలలో దాదాపు 2 వేల నుండి 4 వేల మందికి ఉపాధి లభిస్తుందన్నారు. ఎస్ హెచ్ జి మహిళలు శ్రమించి గార్మెంట్స్ లో 8 గం.లు పని చేయగలమన్న నమ్మకం కలిగిస్తే ఈస్ట్ మెన్ ఎక్స్పోర్ట్ కంపెనీ స్థాపించడానికి యాజమాన్యం ముందుకు వస్తుందన్నారు. పలమనేరు పరిసర ప్రాంతాలలోని 1,200 మంది ఎస్ హెచ్ జి మహిళలకు టైలరింగ్ పై అవగాహన ఉన్నట్లు గుర్తించామని, వీరికి సంబంధించి మొబైలు నెంబర్ లు సేకరించామని, సర్వే ద్వారా వారి నైపుణ్యంను పరిశీలించి గార్మెంట్ కంపెనీ ద్వారా ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. ఈసందర్భంగా పలమనేరు ఎంఎల్ఏ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి మహిళను పారిశ్రామికవేత్తగా తయారు చేయడానికి కృషి చేస్తున్న దన్నారు. పరిశ్రమల స్థాపన ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంభన లభిస్తుందనే ఉద్దేశ్యంతో పలమనేరు, వి.కోట, కుప్పంలో గతంలో అనేక గార్మెంట్స్ పరిశ్రమలను తీసుకురావడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా గార్మెంట్స్ ను ఏర్పాటు చేయడం ద్వారా మహిళలకు ఉపాధి కల్పించడంతో పాటు రాష్ట్ర జిడిపి పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నదన్నారు. పరిశ్రమల స్థాపనకు అనుకూల వాతావరణంను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నదని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.మహిళలు ఇంటి వద్దనే ఉంటూ ఆర్థికంగా ఎదిగే అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి శ్రీదేవి,ఈస్ట్ మన్ ఎక్స్ పోర్ట్స్ గ్లోబల్ క్లాథింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ రితేష్ కుమార్, డిఐసి ఏడి వెంకటరెడ్డి, పలమనేరు మున్సిపల్ కమిషనర్ ఎన్వీ రమణ రెడ్డి, ఏ.పీ.ఎంలు, డిపీఎం లు,సి సి లు, సంఘ మిత్రలు, తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి కూడళ్లలో... ఐరన్ ఫ్రేమ్స్‌తో గ్రీన్ మ్యాట్ చలువ పందిల్లు



**తిరుపతి, మే 3 (నిఘా న్యూస్):** మానవసేవయే మాధవ సేవ గా ఆర్యవైశ్య సంఘం తన సొంత నిధులతో వాహనదారుల సౌకర్యం కోసం భవాని నగర్ టౌన్ కూడలిలో ఐరన్ ఫ్రేమ్స్ దానిమీద గ్రీన్ మ్యాట్ చలువ పందిల్లుగా నిర్మించామని ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి దిండుకుర్తి నరసింహులు తెలిపారు. ఆర్యవైశ్య సంఘం తిరుపతి ఆధ్వర్యంలో టౌన్ క్లబ్ కూడలిలో మూడు వైపుల సిగ్నల్స్ కోసం వేచి ఉండే వాహన దారులు ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందడం కోసం మానవసేవయే మాధవ సేవగా ఆర్యవైశ్య సంఘం తన సొంత నిధులతో ఎన్నో రకాల సేవలను చేస్తూ సేవే పరమావధి అనే ఆర్యవైశ్యుల నానుడి మరొకసారి నిరూపిస్తూ గ్రీన్ మ్యాట్ పెర్మనెంట్ స్ట్రక్చర్ ఐరన్ పైప్స్ వాటికి ఐరన్ ఫ్రేమ్స్ దానిమీద గ్రీన్ మ్యాట్ తో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది మొదట భవాని నగర్ సిగ్నల్ చూద్దాం రెండవదిగా టౌన్ క్లబ్ సర్క్ లలో ఏర్పాటు చేయటం ఏర్పాటు చేయడం జరిగింది. చాలామంది వాహనదారులు వెళుతూ మహత్తర కార్యక్రమం అని ప్రశంసించడం స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ, పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, బుల్లెట్ రమణ, నవీన్ కుమార్ రెడ్డి, పి వెంకటరత్నం, దంపూరి భాస్కర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు శ్రీధర్, హేమచంద్ర, వెంకటేష్ గుప్తా, రక్షా శ్రీనివాస్, ఎల్.వి చంద్రశేఖర్, సుకుమార్, సురేష్, మధు, ఆదర్శ లత తదితరులు పాల్గొన్నారు.

## సింహాచలం గోడ కట్టలేనోడు... అమరావతి రాజధాని నిర్మిస్తాడంట..?

### సింహాచలం ఘటన కూటమి పాలనకు నిలువుటద్దం
### వైసిపి నేత మధుసూదన రెడ్డి




**తిరుపతి, మే 3( నిఘా న్యూస్):** కూటమి పాలన నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా మారిందని వైయస్సార్సీపి రాష్ట్ర రైతు విభాగ ప్రధాన కార్యదర్శి నగిరి పరిశీలకులు ఎన్ ఆర్ జీ ఎస్ కౌన్సిల్ సభ్యులు చిందేపల్లి మధుసూదన్ రెడ్డి అన్నారు, స్థానిక ప్రశ్నలు విలేకరుల సమావేశంలో శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగే రెడ్బుక్ పాలనకు ఆరంభాలకు తోడుగా దేవాలయంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలు అక్రమాలు నిర్లక్ష్య వైఖరి పెచ్చిమీరుతోందని పేర్కొన్నారు. మొన్న పుష్కరాలలో నిన్న తిరుమలలో కేసులాటలు, నేడు సింహాచలం దుర్ఘటనపై కూటమి పాలన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. అందుకు నిదర్శనంగా సాక్షాత్తు దేవాదాయ శాఖ మంత్రి హెూం మంత్రితో సహా ఐదుగురు మంత్రుల సమక్షంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఎనిమిది మంది భక్తులు ప్రాణాలు కోల్పోవడం శోచనీయమన్నారు. పది అడుగుల ఎత్తు 70 అడుగుల వెడల్పు ఉన్న కట్టలేని చంద్రబాబు అంతా పెద్ద అమరావతిని ఎలా నిర్మిస్తాడు ఇలాంటి నాసిరకం కట్టడం వల్లే సింహాచలంలో జరిగిన సంఘటనకి ఎవరు బాధ్యత వహిస్తారని అన్నారు .రెడ్ బుక్కు పాలన పగ ప్రతికారాలు మాని ప్రజల మెచ్చే పాలనందించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రంగయ్య, వెంకటగిరి వైఎస్ఆర్సిపి నాయకులు చెలికం దశరథ రామిరెడ్డి లు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి టీడీఆర్ బాండ్ల పంపిణీ

### 38మందికి అందజేసిన మున్సిపల్ కమిషనర్ ఎన్.మౌర్య




**తిరుపతి, మే 3(నిఘా న్యూస్):** నగరంలో మాస్టర్ ప్లాన్ రోడ్లలో భూములు కోల్పోయిన వారిలో అర్హులైన వారికి టీడీఆర్ బాండ్లు పంపిణీ చేస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో జరుగుతున్న టిడిఆర్ మేళాలో అర్హత పొందిన 38 మందికి శనివారం టిడిఆర్ బాండ్లను కమిషనర్ అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో మాస్టర్ ప్లాన్ రోడ్లలో భూములు కోల్పోయిన ప్రతి ఒక్కరిని ఆన్ లైన్ చేసి అర్హులైన వారికి టీడీఆర్ బాండ్లు ఇచ్చేందుకు మేళా నిర్వహిస్తున్నామని అన్నారు. 556 మందికి టిడిఆర్ బాండ్లు ఇవ్వాల్సి ఉండగా 239 మంది అర్హులను గుర్తించి టిడిఆర్ బాండ్ల కమిటీ ఆమోదం తెలిపిందని అన్నారు. ఇందులో మొదట 27 మందికి, శనివారం 38 మందికి మొత్తం 65 మందికి టిడిఆర్ బాండ్లు అందజేశామని అన్నారు. 174 మంది నగరపాలక సంస్థ కు గిఫ్ట్ డీడ్ ఇవ్వగానే, వారికి టీడీఆర్ బాండ్లు ఇస్తామని అన్నారు. సోమవారం కమిటీ సమావేశమై 85 మంది దరఖాస్తులను పరిశీలించి అనుమతులు మంజూరు చేయనున్నామని తెలిపారు. కాగా 172 మందికి షార్ట్ ఫాల్ ఇచ్చామని, ఇంకా 60 మందిని తమ ప్లానింగ్ సెక్రటరీ గుర్తించే పనిలో ఉన్నారని తెలిపారు. భూములు కోల్పోయిన వారు టిడిఆర్ మేళాకు వచ్చి తమ పత్రాలు అందించి ఆన్ లైన్ లో చేసుకోవాలని కమిషనర్ తెలిపారు. టిడిఆర్ బాండ్లు పంపిణీలో డిసిపి మహా పాత్ర, ఏసీపి లు బాలాజి, మూర్తి, తదితరులు ఉన్నారు.

# రైతులకు తప్పని దొడ్డు రకం వడ్ల గోస



### వడ్లను కొనలేమని తేల్చి చెప్పిన మిల్లర్లు
### పద్మావతి రైస్ మిల్లుకు వద్ద ట్రాక్టర్లతో క్యూ కట్టిన రైతులు

**మద్దూర్, మే 3 (నిఘా న్యూస్):** దొడ్డు రకం వడ్లను అమ్మేందుకు రైతులకు గోస తప్పడం లేదని బోర్లలో నీళ్ళు అడుగంటి పంటలు ఎండిన భాదలో ఉన్న రైతులు ఆశించిన పంట రాకపోయినా చేతికి వచ్చిన కొద్దిపాటి పంటను అమ్మాలన్నా కొనుగోలు సెంటర్లు తీసుకోక పోవడంతో ఎక్కడ అమ్మాలో తెలియక రైతులు ఇబ్బందులకు గురౌతున్నారు.కల్లాల్లో ఉంటే వర్షం పడితే మొత్తానికే చేతికి రాకుండా పోతుందని ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోలేక ఆందోళనలో ఉన్న రైతులు ఆఫీసర్లపై మండిపడితున్నారు. దొడ్డు రకం వడ్లను కల్లాల్లో పెట్టి మిల్లర్ల వద్దకు వెళ్ళి కొనమని వేడుకుంటున్నారు. వడ్లను కొంటారా తగులబెట్టమంటారా అంటూ శనివారం అక్కడికి వచ్చిన సివిల్ సప్లై డీ టీ ఆనంద్ పై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 15 రోజులుగా కోస్గి మండలంలోని ఓ రైస్ మిల్లుల్లో కొంత అమ్మినా వారు టార్గెట్ ఐపోయిందని కొనబోమని తేల్చి చెప్పడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు.దొడ్డు రకం పై ఇటు రైతులకు సమాదానం చెప్పలేక ఆఫీసర్లు మొఖం చాటేస్తున్నారు. మద్దూరు మండలంలో శుక్రవారం నుంచి 5 మిల్లుల్లో వడ్లను కొనేందుకు పర్మిషన్ వస్తుందని ఏపీఎం నారాయణ చెప్పడంతో అదే రోజు నుంచి వడ్ల ట్రాక్టర్లతో మిల్లులకు రైతులు బారులు తీరారు.సొంత కర్చుతో ట్రాక్టర్లను అద్దెకు తెచ్చామని ఆలస్యం అయ్యే కొద్ది కిరాయ భరించాలని వాపోతున్నారు. శనివారం ఉదయం వరకు సుమారు 60 కి పైగా ట్రాక్టర్లతో దాన్యం తెచ్చిన రైతులు అక్కడికి వచ్చిన డీటీ ఆనంద్ పై ఆగ్రహించారు.వాగ్వాదం జరగడంతో పోలీసులు జోక్యం చేసుకొని స్థానిక పద్మావతి రైస్ మిల్లు యజమానితో మాట్లాడి 20 ట్రాక్టర్లు తీసుకునేందుకు ఒప్పించారు.మిగతా 40 కి పైగా ట్రాక్టర్లతో రైతులు ఎదురుచూస్తున్నారు.

## డిగ్రీ కళాశాలలో అడ్మిషన్స్ ప్రారంభం




**ఉప్పల్, మే 3 (నిఘా న్యూస్):** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ 2025 ద్వారా అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. ఇంటర్మీడియట్ లో పాసైన విద్యార్థులు dost.cgg.gov.inలో మే 3 నుండి మే 21 తేదీలోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డా.విజయ్ కుమార్ తెలిపారు. బిఏ,బికాం, బిఎస్సీ ఎంపిసి,ఎపిసిఎస్, బిజెడ్సి మొదలైన కోర్సులు అందుబాటులో ఉన్నాయని, ఆసక్తి గల విద్యార్థులు ఉప్పల్ కూరగాయల మార్కెట్ వద్ద గల కళాశాల కార్యాలయంలో సంప్రదించగలరని దోస్త్ / అడ్మిషన్ల సమన్వయ కర్త జె.విశ్వనాథ్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. కళాశాల సిబ్బందిని 89859 27019 ద్వారా సంప్రదించవచ్చని తెలియజేశారు.

## పెద్దాపురంలో ఎల్లమ్మ తల్లి బోనాలు



**సంగారెడ్డి, మే 3 (నిఘా న్యూస్):** సదాశివపేట మండలంలోని పెద్దాపురం గ్రామం భక్తిశ్రద్ధలతో బోనాల ఉత్సవం మార్మోగి పోయింది.శ్రీ రేణుక మాత ప్రతిష్టా మహోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలో పెద్ద ఎత్తున భక్తులు బోనాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామమంత ఎల్లమ్మ తల్లి బోనాల ఊరేగింపు కొనసాగింది. మహిళలు అలంకరించిన బోనాలతో ఊరేగింపులో పాల్గొని తల్లికి తమ మొక్కులు చెల్లించారు. ఈ వేడుకల్లో భాగంగా సంప్రదాయ కళారూపమైన ఒగ్గు కథ ప్రదర్శన నిర్వహించబడింది. ఎల్లమ్మ తల్లి జీవితం ఆధారంగా సాగిన కథనం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ సదాశివపేట మున్సిపల్ ఛైర్పర్సన్ , మాజీ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ హాజరై, ఆలయ కమిటీ వారిచే శాలువాలతో, పుష్పహారాలతో సత్కరించబడ్డారు. రేణుక ఏల్లమ్మ ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన మహా అన్నదానంతో వేడుకలకు వచ్చిన భక్తులకు ప్రసాదం అందజేశారు.

## మేధావుల ఫోరం ఆధ్వర్యంలో.. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం



**హైదరాబాద్, మే 3 (నిఘా న్యూస్):** సమాజంలోని అన్ని వర్గాల అంశాలను నిష్పక్షపాతంగా సమన్వయం చేస్తూ సమాజ శ్రేయస్సు కోసం ప్రజల్ని చైతన్యవంతులను చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్న పత్రికలను, పాత్రికేయులను ప్రజలు గుర్తించాలని హైకోర్టు మాజీ న్యాయమూర్తి, ఏపీ ట్రిబ్యునల్ అడ్మినిస్ట్రేటివ్ కోర్టు మాజీ చైర్మన్ జస్టిస్ వామన్ రావు అన్నారు. శనివారం తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ ఆధ్వర్యంలో బర్కత్పురాలోని ఆయన కార్యాలయంలో ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మీడియా రంగంలో 30 ఏళ్లుగా సేవలు అందిస్తున్న సీనియర్ జర్నలిస్టులు జూలూరి రమేష్, గొరిగే రమేష్ లను మాజీ జస్టిస్ వామన్ రావు ఆరెకటిక సంఘం నాయకుడు బి.సూర్య, ప్రముఖ సంఘ సేవకులు జి.వేణుగోపాల్ లతో కలసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## వలిగొండలో ఏఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**వలిగొండ, మే 3(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవ పురస్కరించుకొని ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు మారోజు నరసింహ చారి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శిలు మారోజు నరసింహాచారి, సుద్దాల సాయికుమార్ సంయుక్తంగా మాట్లాడుతూ దేశ స్వాతంత్రోద్యమంలో యువకులను సమీకరించి వీరోచితమైన పోరాటం చేసిన ఏకైక యువజన సంఘం ఏఐవైఎఫ్ భగత్ సింగ్ స్ఫూర్తిని నింపుకొని నేటికీ అనేకమైన ఉద్యమాలు చేస్తూ, విద్య, వైద్య వ్యాపారాన్ని రద్దు చేయాలని, ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం, పని హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించాలని, సమగ్ర యువజన విధానం కోసం, ప్రకృతి సంపద ప్రజలకే దక్కాలని, భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయ్మెంట్ గ్యారెంటీ యాక్ట్ ను రూపొందించి, అమలు చేయాలని అన్నారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలని, దేశ వ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను భర్తీ చేయాలని ఏ ఐ వై ఎఫ్ పోరాటాలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భూష శివ, చంద్రమౌళి, పూదూరు నరేష్ బాలగోని మచ్చగిరి ఎంగేజ్ ప్రశాంత్ ఉయ్యాల మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.



అంబర్ పేట్ పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన కిరణ్ కుమార్ ను సన్మానించిన డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు సిద్దార్థ ముదిరాజ్. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నజయ్ ముదిరాజ్, బొట్టు మహేష్ గౌడ్, చాట్ల బద్రినాద్, నరేంద్ర ముదిరాజ్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

– అంబర్‌పేట, మే 3(నిఘా న్యూస్)

## బ్రహ్మేశ్వర ఆలయం వద్ద... మహాకాళేశ్వర విగ్రహా ప్రతిష్టాపన

**ఘనంగా తళసప్త మహోత్సవం**





**లోకేశ్వరం, మే 3 (నిఘా న్యూస్):** మండలంలోని కనకాపూర్ నది ఒడ్డున వెలిసిన అతి పురాతన శివాలయం బ్రహ్మేశ్వర శివాలయం ప్రాంగణంలో శ్రీశ్రీశ్రీ సత్యానంద సరస్వతి మహారాజ్ శిష్యులు శ్రీ శ్రీ శ్రీ బాలయోగి మారాజ్, ధర్మగురు శ్రీ శ్రీ శ్రీ ఆనంద్ సరస్వతి మహారాజ్ ఆద్వర్యంలో శ్రీ మహాకాళేశ్వర విగ్రహా ప్రతిష్టాపన, తళసప్త మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముధోల్ ఎమ్మెల్యే పాల్గొని మహాకాళేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్.గ్రామస్థులు ఆయనకు స్వాగతించి శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు వట్టోలి సాయన్న,మండల మాజీ ఎంపిటిసి జైసాగర్ రావు, ఓబిసి మోర్చా నిర్మల్ జిల్లా అధ్యక్షులు దడిగి భోజన్న, మాజీ సర్పంచ్ సత్యం, చుట్టుపక్కల గ్రామాల గ్రామాల బిజెపి నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు ఉన్నారు.


## నేడు వడ్డెర ఓబన్న విగ్ర ఆవిష్కరణ

**కాంగ్రెస్ పార్టీ ఓ.బీ.సీ మోర్చా నాయకులు వల్లపు ఉప్పలయ్య**



**ఆలేరు, మే 3 (నిఘా న్యూస్):** ఆలేరు పట్టణ కేంద్ర ప్రాథమిక పాఠశాల పక్కన వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ సభను విజయవంతం చేయాలని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హాజరుకానున్నారు. కావున మండల పట్టణ పరిసర గ్రామ ప్రజలు రాజకీయ నాయకులు అందరూ విగ్రహావిష్కరణ సభను విజయవంతం చేయాలని ఉప్పలయ్య తెలిపారు.

# అన్ని ప్రాంతాల అభివృద్ధినే లక్ష్యం



**రాష్ట్ర మంత్రి తుమ్మల, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి నగరంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



**ఖమ్మం, మే 3(నిఘా న్యూస్):** అన్ని ప్రాంతాల అభివృద్ధినే లక్ష్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘు రాం రెడ్డి అన్నారు. శనివారం నగరంలోని 7వ డివిజన్ లో వరద కాలువ నిర్మాణానికి, 49వ డివిజన్‌లో రూ.50 లక్షలతో డ్రైనేజీలు, సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా సభల్లో మంత్రి తుమ్మల, ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు ప్రణాళికా ప్రకారం.. విశాలమైన రోడ్లు, మెరుగైన డ్రైనేజీల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. తమ ప్రాంతాల్లోని ప్రజలంతా.. ఇలాంటి అభివృద్ధి పనులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఆయా కార్యక్రమాల్లో.. మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, మాజీ మేయర్ డాక్టర్ పాపాలాల్, కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు, దొంగల సత్యనారాయణ, జిల్లా నాయకులు సాధు రమేష్ రెడ్డి, కమర్తపు మురళి, కొప్పుల చంద్రశేఖర్, దీపక్ చౌదరి, పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మనువాద ఉన్మాదులను కఠినంగా శిక్షించండి

- దళితులకు దేవాలయ ప్రవేశాలు అందని ద్రాక్షేనా
- దళిత యువకున్ని నడిరోడ్డుపై బట్టలు ఊడదిసి కొట్టిన మనువాధులు
- డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్



**సిద్దిపేట, మే3 (నిఘా న్యూస్):** సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం వేచరేణి గ్రామంలో అంజనేయ స్వామి దేవాలయంలోకి దళిత సామాజిక వర్గమైన బేడ బుడగ జంగం కులానికి చెందిన యువకుడు ఆజయ్ ప్రవేశించాడని అతన్ని నడిరోడ్డుపై బట్టలూడదిసి తాళ్ళతో కట్టేసి, నడిపిస్తూ విచక్షణ రహితంగా కొట్టడం సభ్యసమాజం తల దించుకోవాలని,దళిత కుటుంబాలకు ఆలయ ప్రవేశాలు అందని ద్రాక్షలాగా మారాయని,దళిత యువకున్ని చిత్ర హింసలకు గురిచేసిన మనువాధ కుల ఉన్మాధులను చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని, జిల్లా పోలీస్ అధికారులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ ఆధునిక ఏఐ టెక్నాలజీగా పేరొందుతున్న తరుణంలో కుల వివక్షత అనేక రూపాల్లో బుసలు కొడుతుందని,దళితులకు ఎన్ని చట్టాలున్న దుండగులకు అవి చుట్టాలుగా మారయన్నారు. దళితులు ఈ దేశంలో మంచి దుస్తులు వేసిన తప్పే,గుర్రపు బండి ఎక్కిన,పెళ్లి ఉరేగింపులు చేసిన,కొత్తగా బుల్లెట్ బండి కొన్న, అంబేద్కర్ రింగ్ టోన్స్ పెట్టుకున్న ఆఖరికి ఊరికి దూరంగా ఉన్న దళిత జాతికి దేవాలయ ప్రవేశాలు కూడా శాపంగా మారయన్నారు. దళితుల రక్షణకు వచ్చిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి చట్టాన్ని పకడ్బందీగా అమలు జరిపి మానవ రూపంలో ఉన్న మను వాధులను ప్రజా సమక్షంలో కఠిన శిక్షలు వేయాలని అన్నారు. దళిత యువకుడు ఎదైన తప్పు చేస్తే చట్టానికి అప్పగించాలి కాని,చట్టాన్ని చేతులోకి తిసుకోని దాడులు చేయడం హేయమైన చర్యన్నారు. ఇప్పటికైనా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

# మెరిసిన పేదింటి విధ్యా కుసుమం

**చదువుకుంటాను ఆర్థికంగా సహకరించండి**



**అశ్వారావుపేట, మే 3 (నిఘా న్యూస్):** మధ్య తరగతి కుటుంబాలకు చెందిన పిల్లలే. జీవితానికి మొదటి మెట్టని, ఉన్నత చదువులకు అసలైన పునాది అని భావించి పొద్దుమాపు పుస్తకాలతో కుస్తీ పట్టింది. పుట్టింది పూరి గుడిసెలో అయినా చదువులో మాత్రం ఫస్ట్ క్లాస్. అశ్వారావుపేట మండలం, తిరుమ లకుంట గ్రామానికి చెందిన సోడెం సోమరాజు (లేటు), లక్ష్మి దంపతుల కుమార్తె పేద గిరిజన విద్యార్థిని సోడెం వెంకటరమణ కష్టపడి పదో తరగతి ఫలితాల్లో 525 /600 మార్కులు సాధించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని వెంకటరమణను సన్మానించి అభినందించారు. దమ్మపేట మండలం, అంకంపాలెం బాలికల ఆశ్రమ పాఠశాలలో చదివిన విద్యార్థిని తరగతి గదిలో పాఠాలు వినడంతో పాటు, సొంతంగా నోట్స్ రాసుకున్నట్లు చెప్పుకొచ్చింది. రోజూ సబ్జెక్టుల వారీగా సాధన చేసినట్లు వివరించింది.తండ్రి సోడెం సోమరాజు అనారోగ్యంతో చనిపోయాడు, తల్లి రోజువారీ కూలి దీంతో తల్లి ఆర్థిక పరిస్థితులతో చదువుకు దూరమయ్యేలా ఉంది. దాతలు ముందుకొచ్చి ఆర్థికంగా సాయం అందించాలని విద్యార్థిని తల్లి వేడుకుంటోంది. ఈ కార్యక్రమంలో జుజ్జూరి వెంకన్నబాబు, పానుగంటి లక్ష్మణరావు, కొనకళ్ళ లింగయ్య,చెన్నారావు,మాడి ముత్యాలరావు తదితరులు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త కార్మికుల సమ్మెను విజయవంతం చేయండి

**సిఐటియు జిల్లా నాయకులు రమేష్ గౌడ్**



**ఆలేరు, మే 3 (నిఘా న్యూస్):** కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోర్సు రద్దు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు మోరిగాడి రమేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈనెల జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఐ సి టి ఎస్ సూపర్వైజర్ జ్యోతి ఎస్ వి కిరాణం అండ్ జనరల్ స్టోర్ సముద్రాల శ్రీనివాస్ రాములు గ్రామీణామాలు పేట ఏఈఓ నాగార్జున గోలకొండ రజిత సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తన కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను కార్పోరేట్ అనుకూల చర్యలను మరింత దూకుడుగా అమలు చేస్తుందని అన్నారు. కార్మిక వర్గం సమర్థీల పోరాటాల ద్వారా వంద సంవత్సరాలలో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను ముందుకు తెచ్చింది.వీటికి వ్యతిరేకంగా గత ఐదేళ్లుగా కార్మిక వర్గం చేస్తున్న ఆందోళన పోరాటాలతో లేబర్ కోడ్ ల అమలు ఐదు సంవత్సరాలు ఆలస్యమైన ఇప్పుడు వాటిని అమలు చేసే కార్మిక హక్కులను పూర్తిగా హరించే ప్రయత్నం చేస్తుందని అన్నారు. మాజిక సంక్షేమానికి కోతలు పెట్టిందన్నారు సామాన్యులపై భారాలు మోపి కార్పొరేట్ గుద్ధ సంస్థలకు పెట్టుబడుదారులకు వేల కోట్లపై రాయితీలు ప్రకటించిందని అన్నారు.

ఉపాధి నిరుద్యోగ, అధిక ధరల ఆకలి, ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోక పోగా ఈ సమస్యలు మరింత తీవ్ర రూపం దాచే ఆర్థిక విధానాలు విచక్షణారహితంగా అమలు చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను కాల రాస్తున్న భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాదు రాస్తున్న కేంద్ర ప్రభుత్వనికి నిరసనగా, కేంద్ర కార్మిక సంఘం స్వతంత్ర, అసోసియేషన్ల మే 24 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని నిర్ణయించాయి. సార్వధిక సమ్మెకు ఎస్కేయం పిలుపునిచ్చిందని ఆయన అన్నారు. నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గం ఆధ్వర్యంలో జరిగే సమ్మెకు సమాయత్తం కావాలని కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ కార్యక్రమంలో సిఐటి నాయకులు వడ్డేమాన్ బాలరాజు గన్వాడి ఆయా రుద్రవీణ సరిత ఆలేరు అమాలి బజార్ గ్రామీణ మాలి సీరబోయిన రామ నర్సయ్య మహేందర్ గ్రామీణామాలి గౌరవకొండ ఆంజనేయులు బైరపాక అశోక్ పాల్గొన్నారు.



చిట్వేల్ మండలం కందుల వారిపల్లి గ్రామానికి చెందిన రాత్తిన గుండయ్య సతీమణి జయమ్మ అకస్మత్తుగా మరణించారని తెలుసుకొని వారి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రైల్వేకోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు, ఈ కార్యక్రమం లొ ఎన్డీఏ కుటమి నాయుకులు పాల్గొన్నారు.

– చిట్వేలు మండలం, మే 3 (నిఘా న్యూస్):

## ఏపీలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి




**రైల్వేకోడూరు, మే 3 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు దార్ల రాజశేఖర్ డిమాండ్ చేశారు. రైల్వే కోడూరు సీపీఐ కార్యాలయంలో శనివారం మాట్లాడుతూ, రాష్ట్ర విభజన చట్టం ప్రకారం 10 సంవత్సరాలు మాత్రమే తెలంగాణలో యూనివర్సిటీని ఉంచుతాం అని ఒప్పందం జరిగిందని, 2024 నాటికి గడువు పూర్తి అయినందున. అంబేద్కర్ యూనివర్సిటీని రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

## నేరేడ్మెట్‌లో గృహిణి అదృశ్యం



**మల్కాజిగిరి, మే 3 (నిఘా న్యూస్):** భర్తతో గొడవల కారణంగా ఓ భార్య ఇంటి నుంచి బయటకు వెళ్ళి అదృశ్యమైన సంఘటన నేరేడ్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ సైదులు తెల్పిన వివరాలిలా ఉన్నాయి. ఆర్ కె పురం ఆఫీసర్స్ కాలనీకి చెందిన మధు సురేష్ కుమార్, శ్రీలత భార్యా భర్తలు. వీరి మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ నెల 2వ తేది శ్రీలత ఎవరికి చెప్పకుండా ఇంటి నుంచి బయటకు వెళ్ళి పోయింది. మధ్యాహ్నం 2 గంటల సమయంలో సురేష్ కుమార్ నిద్ర లేచి చూసేసరికి తన ఇంట్లో భార్య కనిపించలేదు. ఆమె ఆచూకీ కోసం బంధువులు, స్నేహితులు వాకబు చేసినా ఫలితం లేదు. దీంతో ఆయన నేరేడ్ మెట్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్ ఐ వి.సైదులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అదృశ్యమైన మహిళ ఆచూకీ ఎవరికైనా తెలిస్తే నేరేడ్మెట్ పిఎస్ ఫోన్ నెంబర్ 8712662133 కు తెలియజేయాలని పోలీసులు కోరారు.

## ఏటీఎంలో డబ్బులు విత్ డ్రా చేసి మర్చిపోయిన వ్యక్తి

**సదరు వ్యక్తికి డబ్బులు అందజేసిన ఎస్ ఐ హారిక**



**శామీర్‌పేట, మే 3 (నిఘా న్యూస్):** శామీర్ పేట్ గ్రామంలోని ఎస్ బి ఐ ఏటీఎం లో డబ్బులు డ్రా చేయడానికి వెల్లిన వల్లపు బుచ్చిబాబు అనే వ్యక్తి ఏటీఎంలో ముందుగానే ఎవరివో డ్రా అయిన డబ్బులు రూ 10 వేలు తీసుకొని పోలీస్ స్టేషన్‌లో అందజేశారు. షామీర్ పేట్ పోలీసు వారు ముందుగానే డ్రా అయిన డబ్బులు ఎవరివనీ బ్యాంక్‌కు వెల్లి ఆరా తీయగా గ్రామానికి చెందిన మహ్మద్ నజీర్ అనే వ్యక్తివి అని తెలుసు కొని ఎస్ఐ హారిక బాధిత వ్యక్తికి అందజేశారు. ఏటీఎంలోనీ డబ్బులు చూసి మానవతాదృక్పదంతో, నిజాయితీతో పోలీసులకు అందజేయ డంతో బుచ్చి బాబును శామీర్ పేట పోలీసులు అభినందించారు.

## డాల్ఫినోస్ కాలనీలో డిఆర్ఎం పర్యటన

**విశాఖపట్నం,మే3(నిఘా న్యూస్):** విశాఖ రైల్వే కాలనీలోని సౌకర్యాలు వసతులను అంచనా వేయడానికి డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బొహ్రా శనివారం డాల్ఫినోస్ కాలనీలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ప్రాథమిక మౌలిక సదుపాయాలు పారిశుద్ధ్యం, లైటింగ్, భద్రత రైల్వే క్వార్టర్ల పరిస్థితిని తెలుసుకున్నారు. కాలనీలో సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.



# పర్వతాపూర్‌లో అనుమతులు లేని ఆసుపత్రి సీజ్

### కనీస విద్యార్హతలు లేకుండా డీ - అడిక్షన్ అండ్ రిహాబిలిటేషన్ కేంద్రం నిర్వహణ





**శామీర్‌పేట, మే 3 (నిఘా న్యూస్):** నల్గొండ జిల్లాకు చెందిన 33 సంవత్సరాల పాండు నాయక్ అనే రోగి మరణించిన సంఘటన నేపథ్యంలో వచ్చిన వార్తల ఆధారంగా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఉమా గౌరీ, జిల్లా మహిళా అభివృద్ధి, బాలల సంక్షేమ శాఖలకు చెందిన అధికారుల బృందం మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని పర్వతాపూర్, మేడిపల్లి (వి అండ్ ఎం), మల్లికార్జున నగర్‌లోని డోర్ నం. 1-83 వద్ద ఉన్న శ్రద్ధా డీ - అడిక్షన్ సెంటర్ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్‌ను తనిఖీ చేసింది. ఈ కేంద్రాన్ని అనుమతులు లేకుండా శ్రీ మధు కుమార్ కొర్లపాటి నిర్వహిస్తున్నట్లు తేలింది. ఇతనికి ఎటువంటి వైద్య అర్హతలు లేవు. తనిఖీలో ఈ కేంద్రం అవసరమైన అనుమతులు లేకుండా నడుస్తున్నట్లు అధికారులు నిర్ధారించారు. తనిఖీ సమయంలో కేంద్రంలో మొత్తం 17 మంది రోగులకు అనధికార వ్యక్తులచే చికిత్స జరుగుతున్నట్లు గుర్తించారు. వెంటనే వారి తల్లిదండ్రులు /సంరక్షకులను సంప్రదించి, రోగులను వారికి అప్పగించారు. అందులో ఇద్దరిని వారి కుటుంబ సభ్యుల సమ్మతితో ఇతర అనుమతిప్రాప్త కేంద్రాలకు తరలించారు. అర్హత కలిగిన వైద్యులు ఉన్నారని తప్పుడు ప్రచారం చేస్తూ, వ్యసనం, మానసిక ఆరోగ్య సమస్యలు లేదా శారీరక గాయాల నుండి కోలుకోవడానికి పేషెంట్లకు మందులు, ఇంజెక్షన్లు ఇవ్వడం ద్వారా బెడ్‌లతో కూడిన సౌకర్యంలో చికిత్స అందిస్తున్నట్లు గుర్తించారు. ఇది అనధికారికంగా క్లినిక్ / ఆసుపత్రిగా నడుస్తోంది. వాస్తవాల ఆధారంగా, అనధికార, చట్టవిరుద్ధ వైద్య పద్ధతుల వల్ల ప్రజా ఆరోగ్యానికి ముప్పు వాటిల్లకుండా ఉండేందుకు, శ్రద్ధా డీ - అడిక్షన్ సెంటర్ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్‌ను, శ్రీ మధు కుమార్ కొర్లపాటి నిర్వహణలో ఉన్న ప్రాంగణాన్ని తక్షణమే సీజ్ చేయడం జరిగింది. ప్రజలు ఇలాంటి అనధికారిక కేంద్రాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి అర్హత కలిగిన వైద్యులు రిజిస్టర్డ్ సంస్థలను మాత్రమే ఆశ్రయించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఉమా గౌరీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి (కీసర డివిజన్) డా. సత్యవతి, జిల్లా మహిళా అభివృద్ధి బాలల సంక్షేమ శాఖ సీడీపిఒ స్వాతి, సూపర్వైజర్ వెంకటేశ్వర రెడ్డి, సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కిష్టారెడ్డి పేటలో.. ప్రభుత్వ భూమి కబ్జా

- అమీన్పూర్ తహసిల్దార్ కి వినతి పత్రం అందజేత
- కిష్టారెడ్డిపేట్ దళిత వాడ సంఘ నాయకులు





**అమీన్‌పూర్, మే 3 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని కిష్టారెడ్డిపేట గ్రామంలోని 1వ సర్వే నెంబరు గల భూమిని కాపాడాలంటూ మండల తహసిల్దార్‌కి వినతి పత్రం కిష్టారెడ్డిపేట దళిత వాడ నాయకులు ప్రజా ప్రతినిధులు అందజేయడం జరిగింది. సుమారు 60 సంవత్సరాల నుండి మాల మాదిగ దళితవాడ నాయకుల సమాధులు ఉంటున్న 1వ సర్వే నెంబర్ స్థలాన్ని కొందరు మైనార్టీ, కటిక సోదరులు కలిసి ఆ స్థలాన్ని అర్థరాత్రి సమయంలో జెసిబితో ఆ సమాధులను తొలగించడం జరిగింది. దళితవాడ సంఘ నాయకులు వెంటనే చేరుకొని అన్యాక్రాంతమైన భూమిని వెంటనే కాపాడాలని గ్రామ పెద్దలను సైతం కోరుతూ మండల అధికారి తహసిల్దార్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఇట్టి విషయంపై తహసిల్దార్ వెంటనే స్పందించి సమాచారం మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ సిబ్బందిని వెంటనే స్థలం పరిశీలించేందుకు పంపించి హద్దులు నిర్ణయించి, రెండు రోజుల్లో స్థలం వివాదాన్ని పూర్తి స్థాయిలో పరిశీలించి ఎవరిది వారికి తేల్చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏర్పుల కృష్ణ, టీ మాణిక్యం, బి రాములు, కృష్ణ, చీమలదారి ముత్యాలు, జంగులు, కే దుర్గయ్య, బి అశోక్, నర్సింగరావు, బిక్షపతి, శివ ప్రకాష్, దుర్గయ్య, దర్శన్, బాబురావు, మురళి, ప్రశాంత్, చిట్టి ప్రవీణ్, చిన్న, బి రాజు, శ్రీకాంత్, రామస్వామి, బి రవి, రాందాస్, ఈ. లింగం, అశోక్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఉప్పల్‌లో కాంగ్రెస్ మొద్దు నిద్ర

- ఎలివేటెడ్ కారిడార్ పనుల్లో ప్రభుత్వ నిర్లక్ష్యం
- ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ బిజెపి శ్రేణుల ర్యాలీ
- మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్




**ఉప్పల్, మే 3 (నిఘా న్యూస్):** ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనుల్లో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ శనివారం ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ హైదరాబాద్ నుంచి యాదాద్రి, వరంగల్ మార్గంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ఉప్పల్ సమీపంలో ఆరు వరుసల ఎలివేటెడ్ కారిడార్ (ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్) నిర్మాణాన్ని ప్రారంభించింది. ప్రాజెక్టు పనుల్లో రాష్ట్ర ప్రభుత్వం సహాయనిరాకరణ కారణంగా తీవ్ర జాప్యం ఏర్పడిందని ఆరోపించారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో, ఈ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం కోసం నితిన్ గడ్కరీ స్వయంగా మంజూరు చేసి గడ్కరీ స్వయంగా వచ్చి శంకుస్థాపన చేసిన ప్రాజెక్టు ను శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ఉప్పల్ అభివృద్ధికి రూ. 600 కోట్లు కేటాయించారని వెల్లడించారు. కేంద్రం రూ. 600 కోట్లు ఇవ్వగా, జీహెచ్ఎంసీకి అవసరమైన స్ట్రీట్ లైట్స్, వాటర్ లైన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆరేళ్లు ఆలస్యం చేసిందని, ఇది రాష్ట్ర ప్రభుత్వ సహాయ నిరాకరణకు ఉదాహరణ అని పేర్కొన్నారు. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్రం అనుమతులు ఇచ్చే సమయంలో, భూసేకరణను ఆరు నెలల లోపు పూర్తి చేయాలని షరతుతో శంకుస్థాపన జరిగిందని,కానీ అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పలు రంగాల్లో తీవ్ర నిర్లక్ష్యం వహించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కరెంట్ స్తంభాలు తొలగించడంలో జాప్యం, సీవరేజ్ లైన్లు తొలగించడంలో అలసత్వం, వాటర్ పైపులైన్ల విషయంలో నిర్లక్ష్యం,నష్టపరిహారం చెల్లింపులో జాప్యం వల్ల కారిడార్ పనులు ముందుకు సాగలేదని పేర్కొన్నారు గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, జీహెచ్ఎంసీ ఈ పనులకు సహకరించలేదు. ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మొద్దునిద్ర వహిస్తూ ఉప్పల్ జంక్షన్ అభివృద్ధిలో జాప్యం చేస్తోందన్నారు. గతంలో మంత్రి కేటీఆర్‌ను నిలదీసిన తర్వాతే ఉప్పల్‌లో కొన్ని స్తంభాలు, ఇతర కట్టడాలు తొలగించబడ్డాయి. మే 5న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ హైదరాబాద్ వస్తున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఒత్తిడి తెచ్చి, ఖచ్చితమైన ఆదేశాలు ఇచ్చి, ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులను వెంటనే పూర్తిచేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బండారి శ్రీవాణి, నాయకులు గొరిగే కృష్ణ, రావుల బాలకృష్ణ గౌడ్, శ్రీనివాస శర్మ, దేవసాని బాలచందర్, బొంగు రమేష్ గౌడ్, రెడ్డి గారి దేవేందర్ రెడ్డి, కొల్లు బాల్ రాజ్, ఏసూరి యాదగిరి, పోతగోని గోపాల్ గౌడ్, రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు సంతోష్ గుప్తా, శాంతి కిరణ్, సంధ్యారెడ్డి, బోరంపేట మురళి, వర్కల రాజేందర్ గౌడ్, ఉప్పు శంకర్, రాము యాదవ్, సంఘీ స్వామి యాదవ్, బోద విద్యాసాగర్, చంద్రయ్య, జ్యోతి, మేనక తదితరులు పాల్గొన్నారు.

# మే5 నుండి జూన్ 16వరకు... రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు

### వానా కాలానికి అన్నదాతలను సమయాత్తం చేసేందుకు కార్యా చరణ



**శామీర్‌పేట, మే3 (నిఘా న్యూస్):** వానకాలంకు అన్నదాతలను సమయాత్తం చేసేందుకు వ్యవసాయ శాఖ కార్యచరణ రూపొందించింది. ఈ కార్యక్రమంలో ఆచార్య జయశంకర్ తెలంగాణ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో శనివారం రైతు ముంగిట్లో శాస్త్ర వేత్తలు పేరుతో ఈ నెల 5వ తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఇప్పటికే రైతులు వానకాలం సాగుకు పొలాలను సిద్ధం చేస్తున్నారు. నకిలీ విత్తనాల బారిన పడటం ప్రతిసారి వేసిన పంటలను మళ్లీమళ్లీ వేయడం అధిక దిగుబడులు సాధనకు మోతాదుకు మించిన ఎరువుల వినియోగంతో ఆర్థికంగా నష్టపోతున్నారు. సరిగ్గా ఇదే సమయంలో రైతుల నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా చైతన్యం చేయనుంది. సీజన్ సమయంలో రైతుల వద్దకే శాస్త్రవేత్తలు వెళ్లడంతో చాలా సమస్యలకు పరిష్కార మార్గం లభించడం జరుగుతుందని వ్యవసాయ అధికారులు భావిస్తున్నారు రైతు వేదికల ద్వారా ప్రతి వారం శాస్త్ర వేత్తలతో ముచ్చటించే కార్యక్రమాలు కొనసాగుతున్న దూర భారంతో చాలా వరకు రైతులు అక్కడికి వెళ్లేందుకు ఆసక్తి చూపడం లేదు దీంతో ఆధునిక వ్యవసాయ శాస్త్ర పరిజ్ఞానం అందుతుంది. జిల్లాలోని మేడ్చల్ ఘట్ కేసర్ మే 5వ నుంచి జూన్ 16వ వరకు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమము ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రతి గ్రామంలో రైతు వేదిక / గ్రామ పంచాయతీ నందు నిర్వహించడం జరుగుతుంది. అదేవిధంగా రైతు నమోదు కార్యక్రమం మే 5వ తారీకు నుంచి ప్రారంభమవుతుంది ఇట్టి కార్యక్రమంలో ప్రతి రైతు కేంద్ర ప్రభుత్వం ఆధారిత పథకాల లబ్దికోసం తన పట్టా పాస్ పుస్తకము, ఆధార్ కార్డుకు లింకు ఉన్నటువంటి ఫోన్ తో వచ్చి మీసేవ ద్వారా గాని లేదా వ్యవసాయ శాఖ అధికారి వద్ద గాని రైతు నమోదు చేయించుకోవాల్సిందిగా కోరారు.

# ఉప్పల్ నల్లచెరువు అభివృద్ధికి 27 కోట్లు మంజూరు

### హైడ్రా అధికారులతో కలిసి పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజిత రెడ్డి



**ఉప్పల్, మే 3 (నిఘా న్యూస్):** ఉప్పల్లోని నల్లచెరువు అభివృద్ధికి భారీగా నిధులు మంజూరైనట్టుగా కార్పొరేటర్ రజిత రెడ్డి ,ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో చెరువు అభివృద్ధికి, సుందరీకరణ పనులకు రూ.27 కోట్ల నిధులు మంజూరు చేసినట్టుగా చెప్పారు. శనివారం కార్పొరేటర్ రజిత రెడ్డి అధికారులతో కలిసి ఉప్పల్ నల్ల చెరువులో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఉప్పల్ లోని నల్ల చెరువు ఒకవైపు కబ్జాలతోనూ, మరోవైపు కలుషిత జలాలతో ప్రమాదకర పరిస్థితి ల్లో ఉంది. దీనిని గ్రహించిన కార్పొరేటర్ ఇదే విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించడంతో పాటు చెరువు అభివృద్ధి, సుందరీకరణకు కావాల్సిన రూ .27 కోట్ల నిధులను మంజూరు చేయించారు. మొదటి విడతలో చెరువు లో అభివృద్ధి పనులను చేపట్టనున్నారని రజిత రెడ్డి అన్నారు. ఇందుకు 9.9 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో చెరువులోకి మంచినీరు వచ్చే విధంగా చూడటం, చెరువులో ఉన్న పూడికను తొలగించడం, చెరువు ఎఫ్ టి ఎల్ పరిరక్షించడం, తూమును నిర్మించడం, తదితర పనులను చేపట్టనున్నట్టుగా కార్పొరేటర్ చెప్పారు.కార్యక్రమంలో హైడ్రా డీ.ఈ. నాగరాజు, ఏ.ఈ.ఈ. సత్యబాబు, తహశీల్దార్ సత్యబాబు యూనిస్, కాంగ్రెస్ నాయకులు బాకారం లక్ష్మణ్, లింగంపల్లి రామకృష్ణ, తుమ్మల దేవి రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, భాస్కర్, అలుగుల అనిల్ కుమార్, బొమ్మాజీ రత్నం, విజయలక్ష్మి, మోహన్ నాయక్, నాగు నాయక్, నాగూర్ భాష, విజయ్, టైలర్ సత్తి, సత్యనారాయణ ప్రశాంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి అభివృద్ధితో.. ఎపికి మహర్దశ

### ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన చంద్రాబు



**అమరావతి, మే 3(నిఘా న్యూస్):** ప్రజల సహకారం, కేంద్ర మద్దతు, పక్కా ప్రణాళికతో అమరావతిని నిర్మిస్తామని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. భారత్ ప్రధాని నరేంద్రమోడీ చేతుల వీరీదుగా పునర్నిర్మాణ పనులకు ప్రారంభోత్సవం జరిగిందని అన్నారు. పునర్నిర్మాణ పనుల ప్రారంభం విజయవంతంపై ఎక్స్ లో సిఎం స్పందించారు. కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన విరీడియా, సోషల్ విరీడియాకు కృతజ్ఞతలు తెలియజేశారు. అందరికీ అవకాశాలు సృష్టించేలా, రాష్ట్రానికి చోదకశక్తిగా నిలిచేలా నిర్మాణం జరుగుతుందని చెప్పారు. తమకు అండగా ఉన్న ప్రజల నమ్మకాన్ని నిలబెడతామని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. అమరావతి పునః ప్రారంభంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఏపీ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా ఎక్స్ లో ప్రధాని ఇలా రాసుకొచ్చారు. అమరావతి అభివృద్ధిలో నూతన, చారిత్రాత్మక అధ్యాయాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లోని నా సోదర, సోదరీమణుల మధ్య ఉండటం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. అమరావతి భవిష్యత్ పట్టణ కేంద్రంగా ఆవిర్భవిస్తుంది.. ఇది ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథాన్ని మెరుగు పరుస్తుందని నేను విశ్వసిస్తున్నాను అని చెప్పుకొచ్చారు. నాకు మంచి మిత్రుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకి అమరావతి పట్ల ఉన్న దార్శనికత, రాష్ట్ర ప్రజల సంక్షేమం పట్ల ఆయనకున్న నిబద్ధతను నేను అభినందిస్తున్నాను అని ప్రధాని మోడీ రాసుకొచ్చారు. ఇక, ప్రధాని నరేంద్ర మోడీ చేతుల వీరీదుగా జరిగిన రాజధాని అమరావతి పనుల పునః ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను అని సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజలకు, రాజధాని రైతులకు, కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన ప్రభుత్వ యంత్రాంగానికి, అధికారులకు, మంత్రులకు, ప్రజా ప్రతినిధులకు, కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లిన విరీడియా, సోషల్ విరీడియా వారికి కృతజ్ఞతాపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నాను అన్నారు. కాగా, ప్రజల సహకారంతో, కేంద్రం మద్దతుతో పక్కా ప్రణాళికతో అందరికీ అవకాశాలు సృష్టించేలా, రాష్ట్రానికి చోదక శక్తిగా నిలిచేలా ఫ్యూచర్ సిటీగా రాజధాని అమరావతిని నిర్మిస్తాం అని హావిరీ ఇచ్చారు. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి సాధించి మాకు అండగా ఉన్న ప్రజల నమ్మకాన్ని నిలబెడతామని తెలుపుతూ ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని చంద్రబాబు వెల్లడిరచారు. మరోవైపు, రాజధాని అమరావతి నిర్మాణ పనులను ఏపీ ప్రభుత్వం వేగవంతం చేస్తుంది. ప్రధాని మోడీ చేతుల వీరీదుగా పునః ప్రారంభోత్సవం కార్యక్రమం పూర్తి కావడంతో పనులు వేగవంతం చేసింది. ఐకానిక్ భవనాల డిజైన్లు ఖరారు చేసేందుకు చర్చలు కొనసాగిస్తున్నారు. ఇప్పటికే డిజైన్లు రూపొందిస్తున్న సంస్థలతో మంత్రి నారాయణ మాట్లాడుతున్నారు. సీఆర్డీయే కార్యాలయంలో నార్మన్ పోస్టర్, హఫీజ్ కాంట్రాక్టర్స్, ఎల్ అండ్ టీ సంస్థల ప్రతినిధులతో మంత్రి సమావేశం అయ్యారు. ఐదు ఐకానిక్ టవర్లు, అసెంబ్లీ, హైకోర్టు భవనాల తుది డిజైన్లపై కసరత్తు చేస్తున్నారు. ఆయా భవనాల డిజైన్లను మంత్రి, అధికారులకు ఆర్కిటెక్చర్ సంస్థల ప్రతినిధులు వివరిస్తున్నారు.

# కరుడుగట్టిన నేపాలీ నిందితులపై లుక్ అవుట్ నోటీసులు

- కాచిగూడ భారీ చోరీ కేసులో పోలీసుల దర్యాప్తు ముమ్మరం
- నిందితుల ఆచూకీ తెలిపిన వారికి రివార్డు
- ఈస్ట్ జోన్ డిసిపి బాలస్వామి




**హైదరాబాద్, మే 3 (నిఘా న్యూస్):** కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన భారీ చోరీ కేసులో ఈస్ట్ జోన్ పోలీసులు కరుడు గట్టిన నలుగురు నేపాలీ నిందితులపై లుకౌట్ నోటీస్‌ను విడుదల చేశారు. గత నెల 21వ తేది రోజు బర్కత్ పుర లింగంపల్లిలోని అమ్మవారి దేవాలయం సమీపంలో నివసించే వృద్ధ దంపతులు హేమ రాజ్ దుగ్గర్( 62)మీనా దుగ్గర్ (59) లా ఇంట్లో చోరీ జరిగింది. ఇంట్లో పని చేసే నేపాల్ కు చెందిన పనిమనిషి మరి కొంతమందితో కలిసి దుగ్గర్ దంపతులకు మత్తుమందు ఇచ్చి కిలో బంగారం 60లక్షల నగదును దొంగిలించుకుని పారిపోయారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన కాచిగూడ పోలీసులు ప్రత్యేక బృందాలతో నిందితుల కోసం గాలింపు చేపట్టారు. పోలీసుల దర్యాప్తులో నేపాల్ కు చెందిన ఐదుగురు నిందితులు ఈ చోరీకి పాల్పడినట్లు తేలింది. నిందితులను బిమ్లా అనే మహిళ దుగ్గల్ కుటుంబం వద్ద పనికి కుదిరిచ్చినట్టు తేలడంతో ఆమెను, ఆమె భర్తను పోలీసులు అరెస్టు చేశారు. చోరీకి పాల్పడిన ఐదుగురు నిందితుల కోసం ప్రత్యేక పోలీస్ బృందాలు నేపాల్‌కు వెళ్లాయి. అయితే దొంగతనం చేసిన నిందితులు నేపాల్‌కు వెళ్లలేదని పోలీసుల దర్యాప్తులో తేలింది. దీంతో ఈస్ట్ జోన్ పోలీసులు చోరీకి పాల్పడిన నిందితులు లోకేంద్ర బహదూర్ షాహి, అర్పిత, దీపేందర్ అలియాస్ గజేందర్, చత్రుబుజు అలియాస్ ఆర్యన్ లకు సంబంధించిన ఫోటోలతో కూడిన లుక్ అవుట్ నోటీసును శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఈస్ట్ జోన్ డిసిపి డాక్టర్ బాలస్వామి మీడియాతో మాట్లాడుతూ కాచిగూడలో చోరీకి పాల్పడిన నిందితులు నేపాల్‌కు వెళ్లలేదని, దేశంలోనే ఎక్కడో తలదాచుకున్నట్లు విచారణలో తేలిందన్నారు. లుకౌట్ నోటీసులో ఉన్న నిందితులను గుర్తిస్తే వెంటనే ఈస్ట్ జోన్ పోలీసులకు సమాచార ఇవ్వాలని డిసిపి ప్రజలను కోరారు. నిందితుల ఆచూకీ తెలిపిన వారికి తగిన రివార్డును అందజేస్తామని పేర్కొన్నారు.

**నిందితుల ఆచూకీ తెలిసినవారు డిసిపి ఈస్ట్ జోన్ హైదరాబాద్:** 918712660501, అడిషనల్ డిసిపి 918712660503, ఏసిపి 918712660506/09, ఎస్ హెచ్ ఓ కాచిగూడ, 918712660540, డిఐ కాచిగూడ 918712660541 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని డిసిపి విజ్ఞప్తి చేశారు.

## దేశం గర్వించే రీతిలో...

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్?

- 21 వేల కోట్లతో 105 స్కూల్స్ ఏర్పాటు
- భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**బోనకల్, మే 3(నిఘా న్యూస్):** దేశం గర్వించే స్థాయిలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.రాష్ట్రంలో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం 21 వేల కోట్ల రూపాయలు మంజూరు చేసిందని వెల్లడించారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణానికి శనివారం భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అద్భుతమైన మేదస్సుతో సమాజానికి మానవ వనరులను అందించాలన్నదే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఉద్దేశం అన్నారు. సాన పట్టిన వజ్రాల్లాగా తయారుచేసి ప్రపంచానికి జ్ఞానాన్ని అందించే విధంగా విద్యా బుద్ధులు చెప్పే విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ని డిజైన్ చేయడం జరిగిందని వివరించారు. ప్రజా ప్రభుత్వ ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మాదిరిగా దేశంలో ఎక్కడ కూడా ఇలాంటి స్కూల్స్ లేవన్నారు.గత దశాబ్ద కాలంగా బిఆర్ఎస్ కబంధ హస్తాలలో కొట్లాడి కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం అన్ని రకాలుగా అభివృద్ధికి దూరమైందని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సకల సదుపాయాలతో కూడిన విద్యా, వైద్యం అందించడానికి ముందుకు వెళ్తున్నామన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బ్రాండ్‌గా యంగ్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేసుకొని రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యా బోధన అద్భుత ప్రజ్ఞ పాఠావాలతో ప్రపంచంతో పోటీపడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దీ లక్ష్యంతో ఈ స్కూల్స్ ను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నామని ప్రజా ప్రభుత్వం ప్రకటన చేసినప్పుడు ఇది సాధ్యమేనా అంటూ బిఆర్ఎస్ హాస్యస్పదం చేసిందని, ఎల్కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తామని ప్రకటన (బిఆర్ఎస్)మేము చేసినట్లుగానే ఇది కాగితాలకే పరిమితం అవుతుందని బిఆర్ఎస్ భావించిందన్నారు.చిత్తశుద్ధి, సంకల్ప బలంతో ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్రవ్యాప్తంగా 58 రెసిడెన్షియల్ స్కూల్స్ ను మొదటి సంవత్సరంలోనే మంజూరు చేసిందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల నుంచి పెద్ద ఎత్తున డిమాండ్ రావడంతో పిల్లల భవిష్యత్తే మా బాధ్యతగా భావించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యావత్తు మంత్రిమండలి సమిష్టిగా ఆలోచన చేసి అదనంగా మరో 47 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను మంజూరు చేశామని వెల్లడించారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com